




# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక






సంపుటి: 5 సంచిక: 11, పేజీలు - 08

మంగళవారం, జూన్ 10, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati



తెలంగాణ పీసీసీ కార్యవర్గం ప్రకటన

2లో..



మిల్లెట్స్ హబ్‌గా హైదరాబాద్

2లో..



పాకిస్థాన్‌లో నీటి సంక్షోభం

2లో..



ఉక్రెయిన్‌పై రష్యా డ్రోన్ల వర్షం

2లో..



## పూర్తి మంత్రివర్గాన్ని
# ఏర్పాటు చేసుకోలేకపోతున్న రేవంత్

**- సీనియర్లకు భయపడుతున్నారా.? హైకమాండ్ చాన్సివ్వడం లేదా.?**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రభుత్వం సమర్థంగా నడవాలంటే వ్యవస్థల్లో సమర్థులైన వారు ఉండాలి. ముఖ్యంగా మంత్రివర్గం పూర్తి స్థాయిలో ఉండటంతో పాటు వారంతా యాక్టివ్‌గా ఉండేలా చూసుకోవాల్సి ఉంది. లేకపోతే పాలనపై ప్రభావం పడుతుంది. పూర్తి స్థాయి మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసుకోకపోతే రాజకీయంగానూ విమర్శలు వస్తాయి. ముఖ్యమంత్రిగా పట్టు లేదని అందుకే మంత్రి పదవుల్నీ ఇవ్వలేకపోతున్నారని అంటారు. ఇప్పుడు ఇలాంటి పరిస్థితి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎదురవుతోంది.

### మరో మూడు మంత్రి పదవులు భర్తీ

తెలంగాణ కేబినెట్‌లో మొత్తం పద్దెనిమిది మంది మంత్రులకు అవకాశం ఉంటుంది. వీరిలో పన్నెండు మంది మాత్రం ప్రభుత్వం ఏర్పడినప్పుడు ఏడాదిన్నర కిందట ప్రమాణ స్వీకారం చేశారు. మరో ఆరు స్థానాలను ఖాళీగా ఉంచారు. వాటిని చూపించి ఎంపీ ఎన్నికల్లో ఆశావహుల్ని పరుగులు పెట్టించాలని అనుకున్నారు. అనుకున్నట్లుగా పెట్టించారు. కానీ ఫలితం ఎనిమిది సీట్ల వద్దనే ఆగిపోయింది. ఈ ఎఫెక్ట్ తో పాటు మంత్రి పదవుల రేసు తీవ్రంగా ఉండటంతో ఇప్పటి వరకూ భర్తీ చేయలేకపోయారు. రెడ్డి సామాజికవర్గంలో పోటీ ఊహించనంతగా ఉంది. ఎవరికి ఇచ్చినా మరొకరు తిరుగుబాటు చేస్తారన్న భయంతో మూడు పదవుల్ని ఖాళీగా ఉంచి మూడింటిని మాత్రమే భర్తీ చేశారు.

### పూర్తి స్థాయి మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసుకోలేకపోయిన సీఎం

ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత పూర్తి స్థాయి మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసుకోవడం సీఎం ప్రధాన విధి. తియతే ఇప్పటి వరకూ హెూం, హెూంశాఖ వంటి ప్రధాన శాఖలన్నీ ముఖ్యమంత్రి వద్దనే ఉన్నాయి. పేరుకు ముఖ్యమంత్రి చూస్తారు కానీ ఆయనకు అంత తీరిక ఉండదు. మంత్రుల్లేని శాఖలన్నమాట. అలాంటి కీలకమైన శాఖలకూ మంత్రులు లేకపోవడం సీఎం విధి నిర్వహణలో సమస్యలు తెచ్చి పెడుతుంది.

2లో..

## గాల్వన్ నుంచి బాలాకోట్ వరకూ

**- సైన్యంపై సామర్థ్యంపై రాహుల్ గాంధీ అనుమానాలు**

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, విపక్ష నాయకుడు రాహుల్ గాంధీ భారత సైన్యం, భద్రతా దళాల సామర్థ్యంపై అనేక సందేహాలు వ్యక్తం చేస్తూ వస్తున్నారు. ఆయనకు సైనిక దళాలపై గౌరవం ఉందా లేదా అన్న అనుమానాలు లేవనెత్తేలా వ్యవహరిస్తున్నారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలు దేశ రక్షణలో నిమగ్నమైన వీర సైనికుల స్ఫూర్తిని దెబ్బతీస్తున్నాయన్న ఆరోపణలు వస్తున్నాయి. భద్రతా దళాలపై ప్రజలలో సందేహం వచ్చేలా చేయడంతో పాటు విభజన వాతావరణాన్ని సృష్టిస్తున్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిస్థితి దేశ ఐక్యత, భద్రతకు తీవ్ర సవాలుగా నిలుస్తోందని బీజేపీ విమర్శలు గుప్పిస్తోంది.

**- భద్రతా దళాల విశ్వసనీయతపై ప్రశ్నలు**



రాహుల్ గాంధీ భారత భద్రతా సంస్థల సామర్థ్యాన్ని, పనితీరును పదేపదే ప్రశ్నిస్తున్నారు. దేశ భద్రత బాధ్యతను నిర్వహిస్తున్న వ్యవస్థలకు మద్దతు ఇవ్వడానికి బదులు, వాటి బాధ్యతలను రాజకీయం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. దేశానికి ఐక్యత, నమ్మకం అత్యంత అవసరమైన సమయంలో ఈ ధోరణి మరింత

2లో..

## 175 నియోజకవర్గాలలో
# ఎంఎస్‌ఎంఈలు ఏర్పాటు

- స్వర్ణాంధ్ర-2047 విజన్ అమలుకు సీఎం చంద్రబాబు శ్రీకారం
- 26 జిల్లా, 175 నియోజకవర్గాల్లో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ల ఏర్పాటు
- ప్రతి యూనిట్ నిర్వహణకు రూ.10 లక్షలు కేటాయింపు
- నియోజకవర్గ యూనిట్‌కు ఎమ్మెల్యే ఛైర్మన్‌గా 9 మంది సభ్యులతో బృందం
- వచ్చే రెండేళ్లలో భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అవుతుందని సీఎం ధీమా
- ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాల దత్తత లక్ష్యం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు దీర్ఘకాలిక లక్ష్యాలతో స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ను విడుదల చేశారు. అంతే కాదు దీన్ని అమల్లో కూడా పెట్టేశారు. 'స్వర్ణాంధ్ర – 2047' విజన్ అమలుకు మరింత ఊతం ఇచ్చేలా సోమవారం చంద్రబాబు రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లోనూ ఏర్పాటు చేసిన ఆఫీసుల్ని ప్రారంభించారు. ఒక్కో కార్యాలయ నిర్వహణకు

2లో..

## కాళేశ్వరంపై 40 నిమిషాల పాటు
# హరీశ్ రావు విచారణ

**- సీడబ్ల్యూసీ వల్లే డిజైన్ మార్చినట్లు వెల్లడి**

- కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరైన మాజీ మంత్రి హరీశ్ రావు
- సుమారు 40 నిమిషాల పాటు ప్రశ్నించిన జస్టిస్ పీసీ ఘోష్
- ప్రాజెక్టు రీడిజైన్‌కు గల కారణాలను వివరించిన హరీశ్
- తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత లేకపోవడం
- మహారాష్ట్ర అభ్యంతరాలే ప్రధాన కారణాలని వెల్లడి

3లో..



## పథకం ప్రకారమే ప్రభాకర్‌రావు లొంగిపోయారు

**- ఫోన్ ట్యాపింగ్ కేసుపై బండి సంజయ్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు లొంగిపోవడం వెనుక పెద్ద వ్యూహమే ఉందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. ప్రభాకర్‌రావు ఒక పథకం ప్రకారమే లొంగిపోయారని ఆయన సోమవారం వ్యాఖ్యానించారు. సిట్ విచారణలో ప్రభాకర్‌రావు ఇచ్చిన వాంగ్మూలాన్ని తక్షణమే ప్రజల ముందు ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు.

2లో..

## ఫోన్ ట్యాపింగ్ కేసులో
## సిట్ విచారణకు ప్రభాకర్ రావు హాజరు

- కేసులో ఏ1గా ఉన్న ప్రభాకర్ రావు
- సుప్రీంకోర్టు ఆదేశాలతో దర్యాప్తునకు సహకారం
- బీఆర్ఎస్ హయాంలో ఫోన్ల ట్యాపింగ్‌పై ప్రధాన ఆరోపణలు



## కొమ్మినేనిని అరెస్ట్ చేయడం
# కక్షసాధింపులకు పరాకాష్ఠ

**- కొమ్మినేనిపై చంద్రబాబు కక్ష ఇప్పటిది కాదన్న జగన్**

- సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్
- ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే గొంతులను అణచివేస్తున్నారని విమర్శ
- ఐదేళ్లలో ఒక ఏడాది గడిచిపోయిందని వెల్లడి
- మరో నాలుగేళ్ల తర్వాత అన్నింటికి సమాధానం చెప్పుకోవాల్సి ఉంటుందని స్పష్టీకరణ



**అమరావతి (ప్రశ్న న్యూస్)** సీనియర్ జర్నలిస్ట్ కొమ్మనేని శ్రీనివాసరావు అరెస్ట్‌పై మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పందించారు. కొమ్మినేని అరెస్ట్‌ను తీవ్రంగా ఖండించిన వైఎస్ జగన్ ఆంధ్రప్రదేశ్ అరాచకానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయిందంటూ ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యం, చట్టం,

2లో..

## బీజేపీ, కాంగ్రెస్ ఎజెండా
## కేసీఆర్‌ను బద్నాం చేయడమే

**- కాళేశ్వరం ప్రయోజనాలు ప్రజలకు తెలుసు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాళేశ్వరం ప్రాజెక్టుపై బీజేపీ, కాంగ్రెస్ పార్టీల విమర్శలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. రెండు పార్టీలు ఒక్కటే ఏజెండాతో కలిసి మా పార్టీ అధినేత కెసిఆర్ గారిని బదనాం చేయాలన్న కుట్రతో పనిచేస్తున్నాయని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ఒక్క వ్యక్తి నిర్ణయం మాత్రమే కాదని,అప్పటి తెలంగాణ మంత్రివర్గం సమిష్టిగా నిర్ణయం తీసుకుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

2లో..

## భారతిరెడ్డి, జగన్ క్షమాపణ చెప్పాలి

**- అమరావతి ఇష్యూలో షర్మిల డిమాండ్**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** అమరావతి వేశ్యల రాజధాని కామెంట్స్ మీద భారతి రెడ్డి, జగన్ బాధ్యత వహించాలని ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల తిరుపతిలో డిమాండ్ చేశారు. మహిళల మనోభావాలు దెబ్బతీసినందుకు క్షమాపణ చెప్పడంలో తప్పు లేదని షర్మిల అన్నారు. ఆంధ్రుల రాజధాని అమరావతి అని మన రాజధాని మీద ఇలాంటి కామెంట్స్ ఎవరు చేసినా క్షమించారని నేరమనని స్పష్టం చేశారు. వేశ్యల రాజధాని అనడం బేస్ లెస్

2లో..

## తెలంగాణలో మహిళలకు
## రూ. 182 కోట్ల విలువైన జీరో టికెట్లు జారీ

2లో..

**- ఆర్టీసీ డిపోలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి**



# ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని అరెస్ట్

**పిడుగురాళ్ల : :** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది గడిచి సూపర్ సిక్స్ పథకాలు వైఫల్యం చెందగా దానికి నిరసనగా వైసీపీ తలపెట్టిన వెన్నుపోటు దినం రాష్ట్రం అంతటా విజయవంతం కావడంతో దాన్ని కప్పి పుచ్చుకోవడానికి సాక్షి ఛానల్ సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు ను అక్రమ అరెస్ట్ చేశారని వైసీపీ రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ ఆరోపించారు. ఈ సందర్భంగా సోమవారం విడుదల చేసిన వీడియో ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్ లో కొమ్మినేని అక్రమ అరెస్టును వైసీపీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇటీవల జరిగిన ఒక డిబేట్ కార్యక్రమంలో కృష్ణంరాజు అమరావతిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆ రోజే వైసిపి, సాక్షి ఛానల్ తరపున ఖండించామని గుర్తు చేశారు. ఎవరో ఒక వ్యక్తి చేసిన విమర్శలతో జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు పై అధికార పార్టీ ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టడం దుర్మార్గమన్నారు. గత ఏడాది కాలంగా జరిగిన ప్రభుత్వ వైఫల్యాలు కప్పిపుచ్చుకోవడానికి అందుకు నిరసనగా వైసీపీ తలపెట్టిన వెన్నుపోటు దినం సక్సెస్ అయిన నేపథ్యంలో దాన్ని డైవర్ట్ చేయడానికే శ్రీనివాసరావు మీద తప్పుడు కేసులు బనాయించారని విమర్శించారు. నేటికైనా కూటమి ప్రభుత్వం ఇలాంటి చర్యలను మానుకుని అభివృద్ధిపై దృష్టి సారించాలని డాక్టర్ అశోక్ కుమార్ హితవు పలికారు.

# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

**- అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు.**

**- జాయింట్ కలెక్టర్ అదితి సింగ్**



**బద్వేలు** ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం సభ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారినే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

# బాలయ్య జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరాలు

**- అని దానాలలో కన్నా రక్తదానం ఎంతో మిన్న**

**- ముస్లిం మైనారిటీ ముఖ్య కార్యదర్శి అబ్దుల్ రెహ్మాన్**



**కౌతాళము** అన్ని దానాల కంటే రక్తదానం ఎంతో మిన్న అని పోయే ప్రాణం ఒక్క రక్తదానంతోనే ప్రాణదాతలు అవుతారని ముస్లిం మైనారిటీ ముఖ్య కార్యదర్శి అబ్దుల్ రెహమాన్ పేర్కొన్నారు సోమవారం బాలయ్య జన్మదిన సందర్భంగా ఏడిపి వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఈ రక్తదాన శిబిరం ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు జి చెన్న బసప్ప, బాపురం శివ మోహన్ రెడ్డి మరియు రైతు సంఘం కార్యదర్శి వెంకటపతిరాజు హాజరయ్యారు. కౌతాళంలో చెన్న బసప్ప ధని ఆఫీస్ నందు ఏర్పాటు చేసిన పక్కదాన శిబిరానికి భారీగా అభిమానులు పాల్గొన్నారు.65 వ జన్మదిన వేడుకలు కు రక్తదానాన్ని తల సేమియా చిన్నారుల కోసం ఈ రక్తదానాన్ని సేకరించడమైనది, పేద ప్రజలకు భోజనాలు ఏర్పాటు చేసి బాలయ్య వేడుకల్లో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, జై బాలయ్య, జై బాలయ్య, అనే ని నాదానాలతో మారుమ్రోగించారు, ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్, దొడ్డన్న గౌడ్, కురుగోడు, నీలకంఠ రెడ్డి, బందుకుంటే గుండప్ప, సర్పంచ్ రవి, ఈరప్ప రాజనందు ,సిద్ధు గొట్టయ్య , చౌదరి సోమశేఖర్, రాజబాబు, మంజునాథ్, బసవ, భాష, భీమయ్య, హుగ్గి నాగ, హోటల్ బసవరాజ్..బాలయ్య ఫ్యాన్స్ తదితరులు పాల్గొన్నారు

# టీబీ పరీక్షల నిర్ధారణ శిబిరం



**మెట్ పల్లి** టీబీ ముక్త్ భారత్ అభియాన్ 100 రోజుల కార్యాచరణ భాగంగా మెట్ పల్లి మండలం లోని ఆత్మకూర్ గ్రామంలోని నిర్వహించిన టీబీ పరీక్షల నిర్ధారణ శిబిరానికి జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ యన్. శ్రీనివాస్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జగ్గసాగర్ వైద్యాధికారి డాక్టర్ అంజిత్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిబీ సూపర్వైజర్ ఆంజనేయులు మాట్లాడుతూ టిబీ అనుమానితులను ఇక్కడే పరీక్షించి, ఎక్సరే లు తీసి ఫలితాలు వెంటనే తెలుపుతామని చెప్పారు. 60 సంవత్సరములు పైబడిన వృద్ధులు పొగ తాగే వారు, ఆల్కహాల్ సేవించేవారు, పొగాకు తినేవారు ,డయాబెటిస్ ఉన్నవారు పూర్వం టీబీ మందులు వాడినవారు, వారి సన్నిహితులకు పరీక్షలు నిర్వహించి రోగనిర్ధారణ అయితే ఉచిత మందులతో పాటు పోషణ బత్యం ఇవ్వబడుతుందని అన్నారు..ఈ సందర్భంగా టీబీ అనుమానితుల68 శాంపిల్స్ సేకరించిటీబీ నాట్ పరీక్షల కోసం కోరుట్ల ఏరియా ఆసుపత్రికి పంపించారు.100 రోజుల కార్యాచరణలో అన్ని సబ్ సెంటర్స్ కవర్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏంఎల్ హెపీ కృష్ణవేణి, సూపర్వైజర్ ప్రభావతి,ల్యాబ్ టెక్నీషియన్ సతీష్ కుమార్, ఆశా కార్యకర్తలు, టి. లావణ్య, పి. లక్ష్మి.హేమ, దేవమని. లావణ్య, పాల్గొన్నారు

# నూతన వైద్య సంవత్సరం ఆరంభానికి ముందే అన్ని సౌకర్యాలు కల్పించాలి

**- వేములవాడ లో బీసీ బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన జాయింట్ సెక్రటరీ : శ్యాంప్రసాద్ లాల్**





వేములవాడ,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడలోని బీసీ బాలుర వసతి గృహాన్ని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ జాయింట్ సెక్రటరీ శ్యాంప్రసాద్ లాల్ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా హాస్టల్ లో చేపట్టాల్సిన ఏర్పాట్లను సమీక్షించారు. వచ్చే కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యే సమయానికి హాస్టల్ అన్ని వసతులతో సిద్ధంగా ఉండాలని ఆయన ఆదేశించారు. ముఖ్యంగా హాస్టల్ కిచెన్,నీటి పంపు (వాటర్ పంప్), పనితీరును పరిశీలించారు. అలాగే విద్యార్థులకు సరఫరా చేయనున్న యూనిఫార్మ్ నాణ్యతను పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని, తగిన పరిశుభ్రత పాటించాలన్న సూచనలు జారీ చేశారు.

# విప్ ఆది శ్రీనివాస్ కృషి ఫలితం పల్లిమక్త-నాగారం రహదారి అభివృద్ధి

**- వేములవాడ నియోజకవర్గంలో గ్రామీణ రోడ్లకు కొత్తరూపు**

**- నియోజకవర్గ ప్రజల హర్షం**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సహకారంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ రోడ్ల అభివృద్ధికి పెద్దపీట వేస్తోంది. ఈ నేపథ్యంలో వేములవాడ నియోజకవర్గం పరిధిలోని కొనరావుపేట మండలం, పల్లిమక్త-నాగారం గ్రామాల మధ్య పంచాయతీరాజ్ రోడ్డుకు కొత్తగా తారురోడ్డు పనులు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ అభివృద్ధి పనులు వేములవాడ శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆదీ శ్రీనివాస్ ప్రత్యేక కృషితో సాధ్యమయ్యాయి. రోడ్డు పనులు ప్రారంభించిన సందర్భంగా ఇరు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ, "ఈ రహదారి మార్గం మా గ్రామాలకు ఎంతో అవసరమైంది. గతంలో రోడ్డు పరిస్థితి చాలా దయనీయంగా ఉండేది. ఇప్పుడు నూతనంగా రోడ్డు వేయడంతో రవాణా సౌకర్యం మెరుగవుతుంది. విద్యార్థులకు,వృద్ధులకు, రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది," అని తెలిపారు.

# ఆధునిక అంబేద్కర్‌లా సీఎం రేవంత్ రెడ్డి దళితుల పక్షాన నిలిచారు

**- ప్రజా ప్రభుత్వ ఏర్పాటుతో దళిత, గిరిజనులకు స్వేచ్ఛ గాలి పీల్చే అవకాశం**

**- ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ప్రీతం**

**హైదరాబాద్ :** ఆధునిక అంబేద్కర్‌లా సీఎం రేవంత్ రెడ్డి దళితుల పక్షాన నిలిచి ప్రజా ప్రభుత్వ ఏర్పాటుతో దళిత, గిరిజనులకు స్వేచ్ఛ గాలి పీల్చే అవకాశం కల్పించారని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ప్రీతం అన్నారు.సోమవారం హ్గంది భవన్ లో మేదిఒయా సంమావేశం లో మాట్లాడుతూ అడ్లూరి లక్ష్మణ్, వివేక్ లను కేబినెట్‌లోకి తీసుకోవడం ద్వారా సాధారణ కార్యకర్తలకు సీఎం రేవంత్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గౌరవం అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దళితుల గొంతు నొక్కే ప్రయత్నం జరిగింది స్వరాష్ట్ర సాధనలో దళితులు, గిరిజనులు పోరాడిన త్యాగాలకు కాంగ్రెస్ స్ఫూర్తిదాయక గౌరవం బీఆర్ఎస్ పాలనలో ఎస్సీల భూములను పార్టీ కార్యాలయాల కోసం కేటాయించడం చిన్నచూపు చుసిన్దన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే స్పీకర్‌గా గడ్డం ప్రసాద్‌ను నియమించి దళితులను గౌరవించింది దళితుడిని డిప్యూటీ సీఎం, ఫైనాన్స్ మినిస్టర్‌గా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే దళితులకు గౌరవస్థానం కల్పించిన కాంగ్రెస్ పార్టీకి చరిత్రలో ప్రత్యేక స్థానం గత పదేళ్ల బిఆర్ ఎస్ పాలనలో లేని విధంగా కాస్మొటిక్ చార్జీలు 50 శాతం మెస్ చార్జీలు 200 శాతం పెంచిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. 50 చోట్ల 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ,సీఎం రేవంత్ రెడ్డిది ఎస్సీల సుదీర్ఘ 30 సంవత్సరాల కల ఎస్సీ వర్గీకరణను ఒక్క సంతకంతో పూర్తి చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీది కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ దుష్ప్రచారం మానేసి అభివృద్ధి పై చర్చకు రండి ఎంగిల మేతులకు ఆశపడి కాంగ్రెస్ ప్రభుత్వం పై దుష్ప్రచారం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరిఇంచారు. మిగిలిన కేబినెట్ బెర్త్ లతో పాటు కార్పొరేషన్ చైర్మన్లలో బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ సముచిత స్థానం కల్పిస్తుంది రాజీవ్ యువ వికాసం తో 5 లక్షల మందికి ఉపాధి కల్పించే ప్రయత్నం సీఎం రేవంత్ రెడ్డిని బలపరిచే విధంగా రాష్ట్ర వ్యాప్త పర్యటనలకు శ్రీకారం చుట్టబోతున్నట్లు తెలిపారు.

# ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో యోగా ర్యాలీ

**పిడుగురాళ్ల :** యోగాంధ్ర 2025 మాసోత్సవములలో భాగముగా సోమవారం పిడుగురాళ్ల పట్టణంలో ని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారిణి డాక్టర్ కే. మేఘమాల ఆధ్వర్యంలో యోగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. పిడుగురాళ్ల పట్టణంలోని 4, 7, 8 సచివాలయాల పరిధిలో యోగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. యోగా యొక్క ఆవశ్యకత, వాటి ఉపయోగాలు, మొదలగు విషయాల గురించి ఈ ర్యాలీలో డాక్టర్ మేఘమాల తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ శాఖ సిబ్బంది డి. బాబు, సచివాలయాల అడ్మిన్లు పి. వీరాంజనేయులు, వినయ్ కుమార్, రామకృష్ణ, ఆయా సచివాలయాల సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# భూమా అఖిలప్రియకు అస్వస్థత



**అళ్లగడ్డ** దొర్నిపాడు మండలం గోవిందిన్నెలో ఓ జాతరకు వెళ్లి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న అఖిలప్రియ స్పృహతప్పి పడిపోయారు. ఉపవాస దీక్షలో ఉండడంతోనే స్పృహతప్పి పడిపోయినట్లు సమాచారం. ప్రస్తుతం ఆళ్లగడ్డ ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

# పూర్తి మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసుకోలేకపోతున్న రేవంత్

అందుకే పూర్తి స్థాయిలో మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసుకోలేకపోవడం సీఎం వైఫల్యమేనంటున్నారు. పొరుగున ఉన్న కర్ణాటకలో పరిస్థితులు ఎలా ఉన్నా మొత్తం మంత్రి వర్గాన్ని సిద్ధరామయ్య ఏర్పాటు చేసుకున్నారని కొంత మంది గుర్తు చేస్తున్నారు.

## హైకమాండ్ ఆపుతోందా? రేవంత్ ధైర్యం చేయలేకపోతున్నారా.?

మంత్రి పదవుల కోసం పోటీ అనేది సహజంగానే ఉంటుంది. కేబినెట్ మంత్రులపై కసరత్తు జరిగినప్పుడు కేవలం ఒక్కటి మాత్రమే ఖాళీగా ఉంచి ఐదు పదవుల్ని భర్తీ చేయాలనుకున్నారని వివాదాస్పదమైన ఒకరిద్దరు మంత్రుల్ని తప్పించి కొత్త వారికి చాన్సివ్వాలనుకున్నారన్న ప్రచారం జరిగింది. కానీ అలాంటి పరిస్థితులు కనిపించలేదు. తీవ్రంగా మంత్రి పదవుల కోసం పోటీ పడుతున్న వారికి చాన్స్ దక్కలేదు. అదే సమయంలో ఉమ్మడి జిల్లాల్లో కొన్ని జిల్లాలకు మూడు పదవులు దక్కాయి కానీ గ్రేటర్, నిజామాబాద్ వంటి ప్రాంతాలకు ఒక్క పదవి కూడా లేదు. ఇలా సమీకరణాలను చూసుకోలేకపోవడం పూర్తి స్థాయిలో మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసుకోలేకపోవడం రేవంత్ రెడ్డికి సమస్యగా మారింది. ఆయన పాలనపై , పార్టీపై, ప్రభుత్వంప పట్టు సాధించలేదనడానికి నిదర్శనమని అంటున్నారు.

# కాళేశ్వరంపై 40 నిమిషాల పాటు హరీశ్ రావు విచారణ

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో చోటుచేసుకున్న అవకతవకలపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట మాజీ మంత్రి హరీశ్‌రావు సోమవారం హాజరయ్యారు. సుమారు 40 నిమిషాల పాటు సాగిన ఈ విచారణలో ప్రాజెక్టు రీడిజైనింగ్‌కు దారితీసిన పరిస్థితులు, బ్యారేజీల నిర్మాణం, నిధుల సమీకరణ వంటి పలు కీలక అంశాలపై హరీశ్ రావు కమిషన్‌కు తన వాదనలు వినిపించారు. ప్రాజెక్టు లేఅవుట్‌ను చూపిస్తూ ఆయన వివరణ ఇచ్చారు.

**- రీడిజైన్‌కు బలమైన కారణాలు**

కాళేశ్వరం ప్రాజెక్టును రీడిజైన్ చేయడానికి ప్రధానంగా మహారాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) నుంచి వచ్చిన అభ్యంతరాలే కారణమని హరీశ్ రావు కమిషన్‌కు తెలిపారు. తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత తక్కువగా ఉందని, ఈ విషయాన్ని సీడబ్ల్యూసీ రెండు వేర్వేరు లేఖల ద్వారా తెలిపిందని, ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని సూచించిందని ఆయన అన్నారు. ఈ లేఖలను కూడా కమిషన్‌కు సమర్పించినట్లు చెప్పారు. "తమ్మిడిహట్టి వద్దే బ్యారేజీ నిర్మించడానికి అన్ని ప్రయత్నాలు చేశాం. అప్పటి మహారాష్ట్ర కాంగ్రెస్ మంత్రిని కూడా కోరాం. కానీ, ఏకపక్షంగా పనులు మొదలుపెడితే ఖర్చు వృథా అవుతుందని వారు చెప్పారు" అని హరీశ్‌రావు వివరించారు. అనంతరం మహారాష్ట్రలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా నాటి సీఎం ఫడ్నవీస్‌ను కలిసి తమ్మిడిహట్టి వద్ద అనుమతి ఇవ్వాలని, ఎంత నష్టపరిహారమైనా చెల్లిస్తామని కోరినట్లు తెలిపారు. "ఏడేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం (మహారాష్ట్ర, కేంద్రం, తెలంగాణలో) తమ్మిడిహట్టి ఒప్పందం కుదర్చడంలో విఫలమైంది. అలాంటిది మేమెలా ఒప్పుకుంటామని మహారాష్ట్ర ముఖ్యమంత్రి అన్నారు" అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే వాప్కోస్ సంస్థ ద్వారా సర్వే చేయించిన తర్వాత ప్రాజెక్టు స్థలాన్ని మార్చాల్సి వచ్చిందని కమిషన్‌కు స్పష్టం చేశారు.

**- బ్యారేజీల నిర్మాణం, నిధుల సమీకరణపై వివరణ**

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం గురించి జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించగా, అన్ని ఆనకట్టల నిర్మాణానికి మంత్రివర్గ ఆమోదం ఉందని హరీశ్ రావు తెలిపారు. ఇంజినీర్ల సూచన మేరకే అన్నారం, సుందిళ్ల బ్యారేజీల డిజైన్‌లో మార్పులు జరిగాయని, గతంలోనూ కొన్ని ప్రాజెక్టుల విషయంలో ఇలాంటి స్థల మార్పులు జరిగాయని ఆయన గుర్తు చేశారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి నేరుగా నీటిని తరలించవద్దని విశ్రాంత ఇంజినీర్లు సూచించడంతో, వారి సలహా మేరకే స్థలం మార్చినట్లు వివరించారు. ప్రాజెక్టుకు అవసరమైన నిధుల సేకరణ కోసమే కాళేశ్వరం కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశామని, దీనికి కూడా మంత్రివర్గ ఆమోదం, ప్రభుత్వ గ్యారెంటీ ఉన్నాయని హరీశ్ రావు కమిషన్‌కు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలు, బ్యాంకుల నుంచే రుణాలు తీసుకున్నట్లు చెప్పారు. ఆనకట్టల్లో నీరు నిల్వ చేయాలని ఎవరు ఆదేశించారని ప్రశ్నించగా, ప్రాజెక్టుల్లో నీటి నిల్వ అనేది పూర్తిగా ఇంజినీర్లు చూసుకునే సాంకేతిక అంశమని, ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని హరీశ్ రావు వివరించారు. విచారణ అనంతరం హరీశ్ రావు మాట్లాడుతూ, "కమిషన్ అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చాను. అన్ని ఆధారాలు సమర్పించాను. తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని చాలా సేపు ప్రశ్నించారు. వాస్తవాలను వివరించాను" అని అన్నారు.

# పూర్ణచంద్రరావు సహకారంతో గర్భిణీ లకు పౌష్టికాహారం

**అమరావతి:** గర్భిణీలు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా ఉండకూడదని ప్రతి నెల గర్భిణీ స్త్రీలకు బలమైన పౌష్టికాహారం స్వచ్ఛంద సంస్థ వారువారు పంపిణీ చేయడం అభినందనీయమని అమరావతి సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఎం హరిబాబు అన్నారు.మండల కేంద్రమైన అమరావతిలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో జన చైతన్య సమితి ఆధ్వర్యంలో పెదకూరపాడు మండలం బుచ్చియ్యపాలెం గ్రామ మాజీ సర్పంచ్ పరుచూరి పూర్ణచంద్రరావు సహకారంతో సోమవారం గర్భిణీలు స్కానింగ్ కు,వివిధ పరీక్షల నిమిత్తం వచ్చిన మహిళలకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు.ఈసందర్భంగా తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి భాష్యం ఆంజనేయులు మాట్లాడుతూ గర్భిణీ లు ఇంటి వద్ద కూడా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, వివిధ గ్రామాల నుండి వచ్చే గర్భిణీ స్త్రీలు ఆకలితో ఇబ్బందులు పడకుండా ఉండాలనే మంచి ఉద్దేశంతో పౌష్టికాహారాన్ని అందించేందుకు ముందుకు వచ్చిన పూర్ణచంద్రరావు అభినందనీయులనీ అన్నారు.గర్భిణీ స్త్రీలు డాక్టర్ల సూచనలను పాటిస్తే ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనిచ్చే అవకాశం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో బుచ్చయ్యపాలెం మాజీ సర్పంచ్ పరుచూరి పూర్ణచంద్రరావు,జన చైతన్య సమితి ప్రతినిధులు గంజిమాల విజయ్ బాబు, బెజ్జం నాగేశ్వరరావు, సమాచారం సిబ్బంది మేకల శ్రీనివాసరావు,షేక్ శంషుద్దీన్, ఎడ్లూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.జన చైతన్య సమితి నిర్వాహకులు గర్భిణీలకు పెరుగన్నం, కోడిగుడ్లు,డ్రైఫ్రూట్స్ లడ్డులు,అరటి పళ్ళు,శనగ విత్తనాల లడ్డులు పంపిణీ చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో ముస్లింలకు మొండిచేయి

**- కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలి**

**- చట్టసభల్లో ముస్లింలకు అన్యాయం**

**- రాష్ట్ర మంత్రివర్గంలో దక్కని చోటు**

**- టిఆర్ఎస్ పార్టీ నాయకులు వనపర్తి జిల్లా మాజీ వక్ఫ్ బోర్డు మెంబర్**

తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీలను అధికార కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా ఎదగకుండా బొంద పెడుతుందని ముస్లింలను కేవలం ఓటు బ్యాంక్ కోసం మాత్రమే వాడుకుంటుందని భారత రాష్ట్ర సమితి మాజీ వక్ఫ్ బోర్డు మెంబర్ షేక్ జహంగీర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. తెలంగాణలో మాయ మాటలతో 100 అబద్ధాల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ముస్లింలకు ఇచ్చిన హామీ డిక్లరేషన్ లో అనేక అంశాలు పొందపరచి అమలు చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా 45 నియోజకవర్గాలలో ముస్లింల ప్రభావం ఉందని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా రాష్ట్ర వ్యాప్తంగా 45 నియోజకవర్గాలలో ముస్లింలకు ఓటు బ్యాంకు కలిగి ఉందని ఆయన అన్నారు. అంతే కదా రాష్ట్రవ్యాప్తంగా 14 శాతం జనాభా కలిగిన ముస్లింలకు రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం లేదని అదేవిధంగా శాసనసభ ఎన్నికలలో ఎమ్మెల్యేలు కూడా ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన నాయకులు లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. గతంలో 10 సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన భారత రాష్ట్ర సమితి నాయకుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ముస్లింలకు టిఆర్ఎస్ పార్టీలో సముచిత స్థానం కల్పించిన సంగతి ఆయన గుర్తు చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రిగా రెవెన్యూ శాఖ మంత్రిగా హోం శాఖ మంత్రిగా మహమూద్ అలీ పని చేశారని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలకు చట్టసభలలో అన్యాయం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతోమంది ముస్లిం మైనార్టీ ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు ఉన్నారని ఇప్పటికి కూడా చెక్కుచెదరకుండా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేసిన ముస్లిం మైనార్టీలను ఎందుకు ఈ రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కల్పించలేదని ఆయన ప్రశ్నించారు.

### ప్రజల నుండి చెత్తను స్వీకరిస్తున్న
# పారిశుద్ధ కార్మికులు

**తుగ్గలి:** మండల కేంద్రమైన తుగ్గలి నందు సర్పంచ్ రవి, సర్పంచ్ గౌరవ సలహాదారులు తుగ్గలి నాగేంద్ర మరియు పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ ఆదేశాల మేరకు పారిశుద్ధ కార్మికులు గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా ప్రజల నుండి చెత్తను స్వీకరిస్తున్నారు.

ఈ సందర్భంగా సర్పంచ్ గౌరవ సలహాదారుడు తుగ్గలి నాగేంద్ర మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పారిశుద్ధ పనులను నిర్వహించి, గ్రామాలలో ఎటువంటి అంటువ్యాధులు ప్రబలకుండా ట్రాక్టర్ ద్వారా చెత్తను పారిశుద్ధ కార్మికుల ద్వారా తొలగిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ప్రభుత్వం అందజేసిన తడి చెత్త,పొడి చెత్త టబ్బులను వినియోగించి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన తెలియజేశారు. పారిశుద్ధ కార్మికులకు గత ఆరు నెలల నుండి పెండింగ్ లో ఉన్న జీతాలను తమకు మంజూరు చేయాలని పారిశుద్ధ కార్మికులు కోరుచున్నారు.ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు అంజనయ్య,బెన్ని తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలకు అధిక ప్రధాన్యత

**హైదరాబాద్** క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయికి ఎదిగేలా రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. నాచారం లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్థాయి బ్యాట్మెంటన్ పోటీలు బ్యాడ్మింటన్ కోచ్ హర్ష ఆధ్వర్యంలో నిర్వహించారు. మూడు రోజులపాటు నిర్వహించిన పోటీలలో గెలిచిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్ గుప్తా విజేతలకు మెడల్స్ అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ, క్రీడా మైదానాల ద్వారానే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని, అన్ని వయసుల వారికి వర్గాల వారికి క్రీడలు ఎంతో అవసరమని రాష్ట్ర ప్రభుత్వము క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం సంతోషకరమని అన్నారు. జిల్లా స్థాయి లో ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రస్థాయి అక్కడి నుంచి జాతీయస్థాయిలో ఆడే విధంగా ప్రభుత్వం తరుపున ప్రోత్సాహం ఉంటుందన్నారు. ఈ నెల 26,27 న రెండు రోజులపాటు తార్నాక ఆర్ ఆర్ సి లో రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు కోచ్ హర్ష తెలిపారు...

# స్కూల్ బిల్లులు చెల్లించండి

**వికారాబాద్** పరిగి నియోజకవర్గంలో నిర్మించిన మన ఉరు మన బడి స్కూల్ బిల్లులు చెల్లించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్కి ఆయా స్కూల్ చేర్మన్లు వినతి పత్రం అందజేసారు. మన ఊరు మన బడి స్కూల్ ల నిర్మాణం పూర్తాయి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా మాకు బిల్లులు రాలేదని ప్రభుత్వం దయతలచి మా బిల్లులు చ్చెల్లించాలని లేదంటే ఆత్మహత్యే మాకు శరణ్యమని తెలిపారు.స్కూల్ చేర్మన్ల ఏర్పాటు పార్టీలకు అతీతంగా జరిగిందని కక్షపూరిత చర్యలకు పోకుండా సీఎం రేవంత్ మా బాధలను అర్థం చేసుకొని బిల్లులు చెల్లించాలని లేదంటే స్కూల్స్ 12న ప్రారంభమయ్యే రోజు బిల్లులు రాని స్కూల్స్ కి తాలలు వేసుకుంటామని హెచ్చరించారు.

# లాయర్ కిడ్నాప్ కేసులో ట్విస్ట్
### - నారాయణే డబ్బులు ఇవ్వాలని బాధితులు

**రంగారెడ్డి** వనస్థలిపురంలో సంచలనం రేపిన అడ్వకేట్ నారాయణ కిడ్నాప్ కేసులో ట్విస్ట్ జరిగింది. బాధితురాలు లక్ష్మి అడ్వకేట్ పాలడుగు నారాయణ ఒక మోసగాడని ఆరో?పించారు. దేశ రక్షణ కొరకై జీవితాంతం శ్రమించి ఆర్మీగా రిటైర్ కాగా వచ్చిన డబ్బులు మోసపూరితంగా కాజేసిన ఘనుడని అంటోంది. 2019లో వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ఆర్మీలో పనిచేసే రిటైర్ అయ్యాడు. అతనికి వచ్చిన డబ్బుతో పాటు మరికొంత జమ చేసుకొని పిల్లల భవిష్యత్తు కోసం దాచుకున్నాడు. అయితే వనస్థలిపురంలో నివసించే బంధువైన పాలడుగు నారాయణ అనే న్యాయవాది వెంకటేశ్వర్లుకు దూరపు బంధువు. కాగా 2019లో మీకు భూమి ఇప్పిస్తానంటూ నమ్మించి రిటైర్ అయ్యాక వచ్చిన డబ్బు ను 35 లక్షల ను వెంకటేశ్వర్లు నుండి నారాయణ తీసుకున్నాడు. అప్పటినుండి భూమి ఇప్పించకపోగా వీరిని తిప్పసాగాడు .వెంకటేశ్వర్లు, ఆయన భార్య లక్ష్మి ఎన్నో సంవత్సరాలు అడ్వకేట్ నారాయణ చుట్టూ తిరిగిన లాభం లేకపోయింది .అయినా సరే చేసేది లేక గతంలో వనస్థలిపురం పోలీస్ స్టేషన్ లో అడ్వకేట్ నారాయణపై ఫిర్యాదు చేయగా డబ్బుల విషయంలో మేము జోక్యం చేసుకోమంటూ వీరిని పంపించి వేశారని లక్ష్మి తెలిపారు. కాగా వెంకటేశ్వర్లు కు అప్పులు పెరగడంతో అడ్వకేట్ నారాయణను గట్టిగా నిలదీశారు. ఆరు సంవత్సరాలు గడుస్తున్న ఇంకా ఎందుకు డబ్బులు ఇవ్వట్లేదని అడిగారు. చేసేది లేక మాకు అప్పులు ఎవరైతే ఇచ్చారో వారికి సమాధానం చెప్పు అంటూ అడ్వకేట్ నారాయణ ను కారులో తన ఇంటి నుండి ప్రకాశం జిల్లాలోని ఎర్రగుంటపాలెం కు తీసుకెళ్లారు .అక్కడ వారితో మాట్లాడిన తర్వాత తిరిగి ఇతని వనస్థలిపురం లోని తన ఇంటికి తీసుకువచ్చారు .అప్పటికే అడ్వకేట్ నారాయణ భార్య సువర్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వనస్థలిపురం పిఎస్ లో కిడ్నాప్ కేసు నమోదు అయింది. దీంతో పోలీసులు రిటైర్డ్ ఆర్మీ వెంకటేశ్వర్లు, బంధువు సరస్వతిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరొక వ్యక్తి పరారీలో ఉన్నారు. కాగా మాకు ఇచ్చే డబ్బుని మాకు ఇవ్వమని అడిగితే పోలీసులు మాపై కేసు నమోదు చేశారని గతంలో మేము కంప్లైంట్ ఇస్తే పోలీసులు పట్టించుకోలేదని లక్ష్మి తెలిపారు. మా వద్ద 35 లక్షలు తీసుకొని భూమి ఇప్పిస్తా అని చెప్పి మోసం చేసిన నారాయణపై ఎందుకు కేసు నమోదు చేయడం లేదని మాకు న్యాయం చేసే వారే లేరా అంటూ లక్ష్మి ప్రశ్నిస్తున్నది.

### ఎమ్మెల్యే రంగారెడ్డిని బుజ్జగించిన
# మంత్రి శ్రీధర్ బాబు

**రంగారెడ్డి** హయత్ నగర్ తొరూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తో మంత్రి శ్రీధర్ బాబు భేటీ అయ్యారు. మంత్రి పదవి రాక పోవడం తో రాజీనామా చేస్తానని అధిష్టానం పై అసంతృప్తిగా ఉన్న ఇబ్రహింపట్నం ఎం ఎల్ ఎ మల్రెడ్డి రంగారెడ్డి ని తొర్రూరు లోని క్యాంపు కార్యాలయం లో మంత్రి బుజ్జగించారు.

శ్రీధర్ బాబు మాట్లాడుతూ నిన్న జరిగిన మంత్రి విస్తరణ లో మంత్రి పదవి రాలేదని రంగారెడ్డి మనస్తాపం చెందారు. నిన్న మా పిసిసి నాయకుడు కూడా మంత్రి పొన్నం తో వచ్చి రంగారెడ్డి తో తన నివాసం లో మాట్లాడటం జరిగింది. 10 సంవత్సరాలు ప్రతిపక్షం గా కూడా పార్టీ కోసం పనిచేసిన వ్యక్తి మంత్రి పదవి రాకపోవడం తో ఆవేదన వ్యక్తం చేశాడని అన్నారు. నేను కేంద్ర అధినాయకత్వానికి మరియు రాష్ట్ర నాయకత్వం తో మాట్లాడతాను. జిల్లాలోని నాయకులు కార్యకర్తలు అందరూ రంగారెడ్డి కి మంత్రి పదవి కావాలని కోరుతున్నారూ. ఈ అంశం పై ముఖ్యమంత్రికి కూడా దృష్టిలో ఉంది. అధినాయకత్వం కూడా దానినీ గుర్తించడం జరుగుతుందని అన్నారు.

# యోగాపై అవగాహనా ర్యాలీ

**శ్రీకాకుళం** శ్రీకాకుళం జిల్లా స్థాయిలో యోగ అవగాహన కల్పించుటకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి సెవెన్ రోడ్ జంక్షన్ వరకు అవగాహన ర్యాలీని నిర్వహించారు.ఈ ర్యాలీని ప్రారంభించారు జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్.ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్, జిల్లా అధికారులు అంగన్వాడి కార్యకర్తలు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.యోగా పట్ల ప్రతీ ఒక్కరూ ఆశక్తిని పెంచుకోవాలని సూచించారు.

### తన్మయి హత్యపై
# గిరిజన సంఘాల అందోళన

**అనంతపురం** అనంతపురం ఎస్పీ కార్యాలయంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఇంటర్ విద్యార్థిని తన్మయి హత్యపై గిరిజన సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. తన్మయి తల్లిదండ్రులతో కలిసి గిరిజన సంఘాలు, మహిళా సంఘాల నేతలు ఎస్పీ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన చేపట్టారు. పోలీసులు చర్యలు తీసుకోవడంలేదని ఆరోపిస్తూ.. జస్టిస్ కావాలంటూ నినాదాలు చేశారు. ఈ నిరసనకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు సంఘీభావం ప్రకటించారు.

# ప్రతి జర్నలిస్టుకు బీమా చేయిస్తా

- జర్నలిస్టులందరూ నాకు ఆత్మీయులే
- నిజాలను నిర్భయంగా రాయడమే నిజమైన జర్నలిజం వృత్తి
- వాస్తవాలను తెలుసుకొని నిర్భయంగా రాస్తేనే సమాజానికి మేలు
- గ్రామస్థాయి నుంచి వచ్చిన నాకు జర్నలిస్టుల సమస్యలు తెలుసు.
- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు ఇందిరమ్మ ఇండ్లు వర్తింప చేస్తాం.
- త్వరలోనే జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనానికి స్థలం నిధులు మంజూరుపై హామీ.
- జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం లో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి** నియోజకవర్గ పరిధిలోని ప్రతి జర్నలిస్టుకు తానే స్వయంగా బీమా చేయిస్తానని అందుకు సంబంధించిన చర్యలు చేపట్టాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి జర్నలిస్టులకు హామీ.ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో నిర్వహించిన వనపర్తి నియోజకవర్గం స్థాయి జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ప్రజలు తనకు ఇచ్చిన అవకాశాన్ని ఒక సామాన్య వ్యక్తి గా ప్రజలతో మమేకమై నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. నియంత్రుత్వ పోకడాతో కాకుండా స్నేహపూర్వకంగా ఎవరి ఆత్మగౌరవం దెబ్బతీయకుండా స్వేచ్ఛ వాతావరణం లోపరిపాలననందిస్తానన్నారు.ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులుగా ఉన్న జర్నలిస్టుల నిజాలను,సమస్యలను నిర్భయంగా వ్రాయాలని సూచించారు.గత ప్రభుత్వ హయాంలో సామాన్యప్రజలకునిత్యావసరాలను సమాకుర్చడంల,రైతులకు,వ్యాపారస్తులకు మౌలిక వసతులు,సాగు నీరు,విధ్యుత్ సౌకర్యలు కల్పించడం విఫలమైదన్నారు.నిర్లక్ష్యానికి,నిస్పృహ కు లోనైనా ప్రతి రంగాలను కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధికి తార్కణం నిలిచేలా చేసి చూపిస్తాన్నారు

చాలా ఏండ్లుగా. అసంపూర్తిగా. మిగిలిపోయినావనపర్తి జిల్లా మండలాల ప్రెస్ క్లబ్ స్థలం,భవన నిర్మాణం,అర్హులైన ప్రతి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపు రాజీవ్ యువశక్తి పథకం వర్తింపు ప్రక్రియ పూర్తి చేసేందుకు తాను బాధ్యత తీసుకుంటాని జర్నలిస్టులకు భరోసా కల్పించారు.జర్నలిస్టుల కుటుంబాలకు విద్యా,వైద్యం రంగాలలో రాయితీలను కల్పించేలా,నియోజకవర్గం లోని ప్రతి జర్నలిస్టుకు భీమా సౌకర్యం తాను చేయిస్తానన్నారు.జర్నలిస్టులకు భవిష్యత్తు లో ప్రభుత్వం తరఫున ఎటువంటి సహాయం చేసేందుకు ఏళ్ల వేళల అందుబాటులో ఉంటానని భరోసా కల్పించారు.జర్నలిస్టులు ఎమ్మెల్యే దృష్టి కి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. వనపర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల జర్నలిస్టులు పాల్గొన్నారు.

### కారుణ్య నియామకాల్లో భాగంగా
# ప్రభుత్వ ఉద్యోగ పత్రం అందజేత
### - పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

**సిద్దిపేట** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం కారుణ్య నియామకాల్లో భాగంగా 1 సంవత్సరం క్రితం అనారోగ్యంతో చనిపోయిన హెడ్ కానిస్టేబుల్ యాదగిరి, కుమారుడైన కె. వినోద్ కు జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగ నియామక పత్రాన్ని అందజేసిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం కారుణ్య నియామకాల్లో భాగంగా 1 సంవత్సరం క్రితం అనారోగ్యంతో చనిపోయిన హెడ్ కానిస్టేబుల్ యాదగిరి, కుమారుడు కె. వినోద్ కు జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగ నియామక పత్రాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు. విధి నిర్వహణలో మరణించిన పోలీసు కుటుంబాలకు విడతలవారీగా కారుణ్య నియామకాలలో ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. నీతి నిజాయితీగా ఉద్యోగాలు చేస్తూ డిపార్ట్మెంట్ కు మంచి పేరు తీసుకుని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏఓ యాదమ్మ, సూపరిండెంట్ ఫయాజుద్దీన్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ మల్లేశం గౌడ్, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### లేనోళ్లకే ఇందిరమ్మ ఇండ్లు..
# ఉన్నోళ్లకు ఇచ్చే ప్రసక్తే లేదు

- మొదటి విడతలో బహుపేదోళ్లకు ఇచ్చాం
- మిగిలిన విడతల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇస్తాం
- ఏదులాపురం మున్సిపాలిటీ పర్యటనలో మంత్రి పొంగులేటి

**ఖమ్మం :** ఏదులాపురం మున్సిపాలిటీ: ఇందిరమ్మ ఇండ్లు లేనోళ్లకే ఇస్తామని... ఉన్నోళ్లు ఆశించినా వాళ్లకు ఎట్టి పరిస్థితుల్లో ఇచ్చే ప్రసక్తే లేదని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లి, తెల్దారుపల్లి, పోలేపల్లి ప్రాంతాల్లో బీటీ, సీసీ రోడ్లకు శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... ప్రజలు ఏరికోరి తెచ్చుకున్న ఇందిరమ్మ ప్రభుత్వానికి ఏడాదిన్నర పూర్తి కావొస్తుందని తెలిపారు. ఈ ఏడాదిన్నర కాలంలో మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, రైతు భరోసా, సన్నాలకు బోనస్, రేషన్ షాపుల ద్వారా ఉచిత సన్నబియ్యం ఇలా అనేక సంక్షేమ పథకాలను ప్రజల దరి చేర్చామని పేర్కొన్నారు. ఇంకా అమలు చేయాల్సిన హామీలు కొన్ని ఉన్నాయని వాటన్నింటిని కూడా ఒక్కరోజు ఆలస్యమైనా అమలు చేస్తామన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్లే సంక్షేమ పథకాలు ప్రజల దరిచేర్చడంలో కాస్త ఆలస్యమవుతుందని తెలిపారు. తొలి విడతలో ఇందిరమ్మ ఇండ్లను పేదవాళ్లలో బహుపేదవాళ్లకు ఇవ్వడం జరిగిందన్నారు. రెండు, మూడు, నాలుగు విడతలు కూడా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని తెలిపారు. ఇప్పుడు ఇళ్లు రాలేదని బాధపడొద్దని రాబోయే విడతల్లో వారికి ఖచ్చితంగా ఇచ్చే బాధ్యత తనదని పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో వచ్చే ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసే వారికి ప్రజల ఆశీస్సులు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట

**రామగుండం :** పాలకుర్తి మండలంలోని ఈసాలతకళ్లపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మరియు వారి సతీమణి, మక్కన్ సింగ్ సేవా సమితి చైర్మన్ శ్రీమతి మనాలి ఠాకూర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని వారు ఆలయ ప్రాంగణంలో ప్రతిష్ఠించి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ "డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా దేశానికి అందించిన సేవలు అపూర్వమైనవి. సామాజిక సమానత్వానికి అడ్డుకట్ట వేసిన వ్యవస్థలపై ఆయన పోరాటం ప్రతి భారతీయుడికి ప్రేరణగా నిలుస్తుంది. ఆయన ఆశయాలను నేటి తరం నెరవేర్చే దిశగా ముందుకు సాగాలి," అని పేర్కొన్నారు. అలాగే శ్రీమతి మనాలి ఠాకూర్ మాట్లాడుతూ "అంబేద్కర్ గారి విలువలు, చరిత్ర గురించి గ్రామీణ స్థాయిలో పిల్లలకి మరియు యువతకి తెలియజేయడం మన బాధ్యత. ఈ విగ్రహం కొత్త తరం యువతకి మార్గదర్శిగా నిలవాలి," అని తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై, తమ ప్రేమాభిమానాలను వ్యక్తం చేశారు. అంబేద్కర్ యువజన సంఘం, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొన్నారు.ఈసాలతకళ్లపల్లి గ్రామ అభివృద్ధికి అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందిస్తామని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హామీ ఇచ్చారు. కార్యక్రమం అనంతరం గ్రామ ప్రజలతో వారిద్దరూ భేటీ అయి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# మర్సపూడి లో వృద్దురాలిపై దాడి :గాయాలు

**ఏలూరు** నూజివీడు మండలం మర్సపూడి గ్రామంలో ఇద్దరు వ్యక్తులు వృద్ధురాలి దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రేపాని వెంకట నరసమ్మ(70) అనే వృద్ధురాలపై బోకినాల.యేసు బాబు,గద్దల.అభిలాష్ అనే వ్యక్తులు దుర్భాషలాడి దాడి చేసిన వైనం . వృద్ధురాల పై దాడి చేస్తుండగా స్థానికులు అడ్డుకున్నారు.

దాంతో గొల్లపల్లి గ్రామం నుండి మరికొంతమంది యువకులను తెచ్చి అడ్డుకున్న వ్యక్తులపై కూడా దాడి చేసారు. వృద్ధురాలు, మరి కొంతమంది స్థానికులకు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.

### వేములవాడ కోడెల మరణాలను
# తక్షణమే నివారించాలి



నిజామాబాద్ బీఆర్ఎస్ హయాంలో అన్ని గ్రామాల్లో చిన్న ఆలయాలను కూడా అభివృద్ధి చేశామని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధి కోసం కేసీఆర్ రూ.2 వేల కోట్లు ఖర్చు చేశారని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. మహిళలకు 2,500 ఇచ్చేంత వరకు పోరాటం చేస్తామన్నారు. కల్యాణలక్ష్మిలో భాగంగా వెంటనే తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.వేములవాడలో రోజుకొక రాజన్న కోడె మరణిస్తున్నా.. కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కవిత మండిపడ్డారు. నిజామాబాద్ జిల్లాలోని ఇందల్వాయి రామాలయాన్ని సందర్శించి మాట్లాడారు. ఆలయాల మీద ఏ మాత్రం శ్రద్ధ ఉన్నా సీఎం రేవంత్ తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజన్న కోడెల మరణాలను ఆపడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ఇందల్వాయి రామాలయం అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# జిల్లా ఇన్చార్జ్ మంత్రికి ఘన స్వాగతం



**పుంగనూరు** పుంగనూరు నియోజక వర్గం చౌడేపల్లి మండలం బోయకొండ గంగమ్మ దేవస్థానం వద్ద యోగా కార్యక్రమం లో పాల్గొనేందుకు జిల్లా కు విచ్చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి ఘన స్వాగతం లభించింది.11 అంతర్జాతీయ యోగా దినోత్సవం ను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర (మే 21 నుండి జూన్ 21 వరకు) కార్యక్రమంలో భాగంగా పర్యాటక ప్రదేశాలలో యోగా కార్యక్రమం అవగాహన నిమిత్తం చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా సోమవారం అయన జిల్లాకు వచ్చారు. జిల్లా పర్యటక శాఖ అధికారి గౌరీ,డిఎస్డిఓ బాలాజీ, పలమనేరు ఆర్డిఓ భవాని, బోయకొండ గంగమ్మ దేవస్థానం ఈఓ ఏకాంబరం, చౌడేపల్లి తహసిల్దార్ హనుమంతు నాయక్, ఎంపీడిఓ లీలా మాధవి ప్రజా ప్రతినిధులు మంత్రికి స్వాగతం పలికారు.

### ఆరోగ్య సమస్యలు లేవు
# ముద్రగడ బహిరంగ లేఖ

**కాకినాడ** ప్రజలకు ముద్రగడ పద్మనాభరెడ్డి లేఖ రాసారు. ఈ మద్య మాకుటుంబంపై ఒక కుటుంబం దాడి చేస్తున్న సంగతి మీకు తెలుసు. ఆ కుటుంబానికి, మాకు చాలా సంవత్సరాల క్రితమే మనస్పర్ధలు వచ్చాయి. ..ఒక సంవత్సరము నుండి పూర్తిగా అన్ని రకాల రాకపోకలు బంద్ అయ్యాయి. వారి జోలికి నేను వెళ్ళడం లేదు, అయినా మమ్ములను టార్గెట్ చేస్తున్నారు. కారణం మా చిన్నాబ్బాయి గిరిబాబు ఎదుగుదల చూడలేక అసూయతో రగలిపోతున్నారు. నాకు కేన్సర్ వచ్చిందని ఇంట్లో బంధించి చిన్న కొడుకు, వారి మామ పట్టించుకోవడం లేదని బాధాకరమైన మాటలు అంటున్నారు. ఈ రోజు వైద్యం చేయించుకుని ఆరోగ్యంగా ఉన్నానంటే నా చిన్నకొడుకే 100-1000 శాతం కారణం అని చెబుతున్నాను. రోజు అన్ని సేవలు నాకు చేయకుండా గిరి బయటకు వెళ్లడు. గతంలో నా భార్యకు తీవ్ర అనారోగ్యం వచ్చినప్పుడు హైద్రాబాద్ హాస్పటల్లో ఆపరేషన్ చేయించుకుని సుమారు 15 రోజులు తరువాత హాస్పటల్ నుండి విశ్రాంతి కోసం మీ ఇంటికి వస్తే ఇంటి నుండి బయటికి పంపిన సంగతి మీ ఇరువురూ మర్చారా అని ప్రశ్నించారు. ఇప్పుడు మీ మాటలు వింటుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుంది. నాకు వయస్సు రీత్యా వచ్చే ఆరోగ్య సమస్యలు తప్ప మరే సమస్యలు లేవు. నేను పార్టీ కార్యక్రమాలకు హాజరవుతున్నాను మరియు నిత్యం నా ఇంటికి వచ్చిన అభిమాన ప్రజలందరితోనూ కలుస్తున్నాను. నన్ను బంధించి ఉంచడం కాని, మానసికంగా హింసించడం కాని ఎవ్వరి తరం కాదని తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ప్రభుత్వ జీ.వోలపై ఆ కుటుంబం వారు సలహా ఇచ్చామని అంటున్నారు. మీకు అంత దమ్ము ఉంటే కాపు రిజర్వేషన్ మరియు ముఖ్యమంత్రి ఎన్నికలలో ఇచ్చిన హామీలను, సూపర్ సిక్స్ పథకాలును అమలు చేయించి మీ డబ్బా కొట్టుకోండి. నిజంగా అదే నిజమైతే రాష్ట్ర ముఖ్యమంత్రిని, లోకేష్ బాబుని, మరియు ఉప ముఖ్యమంత్రిని చూసి జాలి పడుతున్నానని అన్నారు.

## బొజ్జల వారి ఇంటి వెలుగు



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి కి బొజ్జల బృందమ్మ టిడిపి కుటుంబ సభ్యులు శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధిలో శాసనసభ్యులు శ్రీ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కి చేదోడు వాదోడుగా ఉంటూ తెలుగుదేశం పార్టీలోని మహిళా శక్తికి అండదండగా నిలుస్తూ మహిళల అభివృద్ధి కోసం శ్రమిస్తున్న ప్రియతమ శాసనసభ్యులు బొజ్జల సుదీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి కిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు టిడిపి నాయకులు ప్రజలు కార్యకర్తలు భవిష్యత్తులో మరెన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కి చేదోడువాదోడుగా నిలవాలని, శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల ఆశీస్సులు బొజ్జల రిషితా రెడ్డి కినిండుగా ఉండాలని కోరుకున్నారు.శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి బొజ్జల రిషితా రెడ్డి ఆధ్వర్యంలో బొజ్జల అభిమాని తెలుగుదేశం నాయకులు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## డివిజన్ ప్రజలతో
## సమావేశం అయినా ఎమ్మెల్యే మాధవరం



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) కూకట్పల్లి నియోజకవర్గంలో ఉన్న డివిజన్లల్లో నెలకొన్న మౌళిక సమస్యల పై ఫోకస్ చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణ రావు.ఈ నేపథ్యంలో నిన్న ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ నివాసంలో ఏర్పాటు చేసిన రివ్యూ సమావేశంలో కాలనీ,బస్తీ అధ్యక్షులతో చర్చించారు.ముఖ్యంగా డివిజన్ పరిధిలో ఉన్న ప్రజలు స్థానికంగా నెలకొన్న సమస్యలు పార్కులు,రోడ్లు,డ్రైనేజీ, మంచి నీటి సమస్య,దోమల బెడద,విద్యుత్ సరఫరాలో కోతలు,వీధి దీపాల వెలుగక కొత్త ఇబ్బందులు కాలనీల్లో ఎదుర్కొంటున్నామని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సమావేశంలో మాధవరం మాట్లాడుతూ స్థానికంగా కాలనీ వాసులకు ఎదురౌతున్న సమస్యలు వీలైనంత త్వరగా తీర్చాలని సంబంధిత శాఖ అధికారులకు పూర్తి చేయాలని సూచించారు.అలాగే గతంలో ప్రభుత్వం ఉన్నప్పుడు అత్యధిక నిధులతో ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసిన విషయం గుర్తు చేశారు. అదిగాక నా భూతో నా భవిష్యత్ ఎవ్వరూ ఊహించని విధంగా ఈ పరిధి అభివృద్ధి చేసినా ఘనత కేవలం బిఆర్ఎస్ ప్రభుత్వానిదే అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కర్రె జంగయ్య, నియోజకవర్గం మైనారిటీ అధ్యక్షుడు సయ్యద్ ఎజాజ్ బాయ్, డివిజన్ మైనారిటీ అధ్యక్షుడు ఇర్ఫాన్ బాయ్,కార్యదర్శి మేకల హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ నగర్లో నూతన విద్యుత్ స్తంభాలు: తిరుపతి



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ పరిధిలో మౌళిక సమస్యల పై శంఖారావం ఊదిన బిజెపి నేతలు.గత పది ఏళ్ళుగా ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన పరిధిలో ఉన్న జయశంకర్ నగర్ వాసులు విద్యుత్ స్తంభాలు లేక గత కొన్ని సంవత్సరాలుగా చీకటిలో నానా రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు స్థానికులు.అలాగే హరిజన బస్తీలో కూడా సేమ్ ప్రాబ్లం.ప్రజలు ఫేస్ చేస్తున్న సమస్యలు చూసి ఏనుగుల తిరుపతి వేంటనే మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లారు ఆయన యుద్ధప్రాతిపదికన సంబంధిత విద్యుత్ అధికారులతో చర్చించారు. నిన్న సోమవారం ఉదయం జయశంకర్ నగర్,హరిజన బస్తీలో పద్దెనిమిది విద్యుత్ స్తంభాలు బిజెపి నేతలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యుత్ అధికారులు.స్థానిక ప్రజలు హర్షం వ్యక్తంచేశారు.అలాగే స్థానిక భాజపా నేత ఏనుగుల తిరిపతి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ రావు, అశోక్ యాదవ్, రమేష్, దేవయ్య, మని, రవి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కల్లెడ గ్రామ రెవెన్యూ సదస్సు

**రూరల్ తహసీల్దార్ శ్రీనివాస్, గిర్దావర్లు భూమయ్య, షేమ్ షోద్దీన్**

**-మిస్సింగ్ సర్వే నెంబర్, వారసత్వం పట్టా, భూ రికార్డులో తప్పులు సవరణ**




జగిత్యాల జిల్లా(ప్రశ్నన్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం రైతులకు ఎంతో ఉపయోగకరంగా తయారయింది. జగిత్యాల జిల్లా కల్లెడ గ్రామములో జరిగిన రెవెన్యూ సదస్సుల్లో కల్లెడ పాక్స్ చైర్మన్ సందీప్ రావు, రూరల్ తహసీల్దార్ శ్రీనివాస్ గిర్దావర్లు భూమయ్య, షేమ్ షోద్దీన్ ఫాల్గొన్నారు. ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. మిస్సింగ్ సర్వే నెంబర్, వారసత్వం పట్టా, రికార్డులో తప్పులు సవరణ, తదితర భూ సమస్యల పరిష్కరించేందుకు ప్రభుత్వం తీసుకున్న కొత్త చట్టం భూభారతి ద్వారా రైతులకు మేలు జరిగేందుకు రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసి రెవెన్యూ అధికారులు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు.ఈ కార్యక్రమంలో కల్లెడ పాక్స్ చైర్మన్ సందీప్ రావు, జగిత్యాల రూరల్ తహసీల్దార్ శ్రీనివాస్,గిర్దావర్లు భూమయ్య, షేమ్ షోద్దీన్,సీనియర్ సహాయకులు గంగారాం,జూనియర్ సహాయకులు నిరంజన్, శ్రీనివాస్, సుజాత,గంగరాజం, రాజేందర్, భాస్కర్, సల్మాన్ ఫాల్గొన్నారు.

# కాలనీ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు
# సాగుతామని ప్రమాణం చేస్తున్నాం

**అధ్యక్షుడు మేడ బాపురాజు,ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, కోశాధికారి శివకుమార్**




బోడుప్పల్(ప్రశ్న న్యూస్) గమేడ్చల్ జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ చెంగిచర్ల చిన్న క్రాంతికాలనీ లో గత వారం రోజుల క్రితం ముగిసిన కాలనీ ఎన్నికల్లో గెలుపొందిన అధ్యక్షుడు మేడ బాపురాజు, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, కోశాధికారి శివకుమార్ ప్రమాణ స్వీకారం ఆదివారం నిర్వహించారు.ఈ ప్రమాణ స్వీకారానికి బోడుప్పల్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ చందర్ గౌడ్, మాజీ కో-ఆప్షన్ నెంబర్ రంగ బ్రహ్మన్న గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్త ప్రభాకర్ గౌడ్, బోడుప్పల్ బిజెపి ఈస్ట్ జోన్ అధ్యక్షులు ఏర్పుల మహేష్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాసాల కుమార్ యాదవ్, కాంగ్రెస్ యువ నాయకులు బింగి యోగేష్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అనంతరం వారు అధ్యక్షుడు బాపురాజు,ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి లు మాట్లాడుతూ... చుట్టుపక్కల కాలనీ వాసులకు రెండుసార్లు కాలనీ ఎన్నికలు జరిగాయి,కానీ చిన్న క్రాంతి కాలనీలో కొన్ని విభేదాల వల్ల నిర్వహించక పోవడంతో కాలనీ వాసులు మొత్తం ఏకమై ఏ ఒక్క రాజకీయ నాయకుని ప్రమేయం లేకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకోవడం చాలా ఆనంద దాయకం. ఎన్నికల్లో గెలుపు, ఓటమిలు సహజం, కాబట్టి ఓడిపోయిన వారు కృంగిపోకుండా, గెలిచిన వారికి సహకరించి కాలనీ అభివృద్ధిలో తోడ్పాటుగా నిలవాలని సూచించారు. అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతామని ప్రమాణం చేస్తామని అన్నారు.ముఖ్య అథిదులు మాట్లాడుతూ...కాలనీ అభివృద్ధి విషయంలో గెలుపొందిన కమిటీ సభ్యులు, కాలనీ వాసులను కలుపుకొని సమస్యలపై బోడుప్పల్ అధికారులకు వినతి పత్రాలు అందించినట్లయితే వాటిని నెరవేర్చే దిశగా మా వంతు మేము కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రధానంగా ఉన్నటువంటి డ్రైనేజీ, రోడ్లు, నీటి సమస్యలను పరిష్కరించాలని గెలుపొందిన కమిటీ సభ్యులు నాయకుల దృష్టికి తీసుకువెళ్లారు. దాంతో పాటుగా చిన్న క్రాంతి కాలనీకి కాలనీ బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు.దీనికి గాను నాయకులు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు గొరిగే నరసింహ కురుమ, వర్కింగ్ ప్రెసిడెంట్ నిలుగొండ వెంకటేష్ గౌడ్,సలహాదారులు, ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు, సహాయ కార్యదర్శులు, మెంబర్లు, కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# దళిత,వెనుకబడిన సామాజిక వర్గాల
# అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట

**- కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల జిల్లాకు బలమైన ప్రతినిధులు అవసరం**

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు: బుర్ర రవితేజ గౌడ్**



వేములవాడ, (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ లో కొత్తగా ముగ్గురు మంత్రులను తీసుకోవడాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుర్ర రవితేజ గౌడ్ స్వాగతించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తోంది. ముఖ్యంగా దళితులకు, వెనుకబడిన తరగతుల వారికి ప్రాధాన్యత ఇస్తోంది" అన్నారు.

"ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రి, స్పీకర్ తో పాటు ముగ్గురు దళిత మంత్రులు ఉన్నారు. గత ప్రభుత్వం దళితులను మోసం చేసినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం వారి న్యాయమైన హక్కులను కాపాడుతోంది," అని అన్నారు.ఇంకా మిగిలిన మూడు మంత్రి పదవుల్లో మున్నూరు కాపు సామాజిక వర్గానికి కూడా అవకాశం లభిస్తుందని ప్రజలు ఆశాభావంతో ఉన్నారని పేర్కొన్నారు.

### - కేటీఆర్‌కు బలమైన ప్రతిస్పందన అవసరం

"మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమారుడు కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లాను బలంగా ఎదుర్కొనాలంటే మంత్రి పదవిని ఇవ్వడం,కేకే మహేందర్ కు ఎమ్మెల్సీ పదవి కేటాయించడం అవసరం" అని సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారని తెలిపారు.

### - ఇందిరమ్మ ఇళ్ల పునఃప్రారంభంపై ఆనందం

"గతంలో వైఎస్ఆర్ హయాంలో 'ఇందిరమ్మ ఇళ్లు' అందించగా, మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదోడి సొంతింటి కల నెరవేరుతోంది," అని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో అత్యధికంగా ఇందిరమ్మ ఇళ్ళకు అనుమతులు లభించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

### - సీఎంఆర్ఎఫ్, సన్న బియ్యం పథకాలపై హర్షం

వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనన్న అధిక సంఖ్యలో సీఎంఆర్ఎఫ్ నిధులు తెచ్చినందుకు ప్రశంసించారు. "గతంలో దొడ్డు బియ్యం ఇచ్చిన స్థానంలో ప్రస్తుతం ప్రతి ఇంటికి సన్న బియ్యం అందిస్తున్న ప్రజా ప్రభుత్వం పేదల పక్షాన నిలుస్తోంది," అని అభినందించారు.

### - ప్రజల మద్దతు అవసరం

రానున్న రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మరిన్ని ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. ప్రజలు ప్రజాప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇమ్మడిశెట్టి విశాల్,కవ్వంపెల్లి నరేశ్,సన్నీ, సోఫియాన్,జీవాన్ను తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సిబ్బంది కొరతతో ట్రాఫిక్ ఇబ్బందులు






శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) ఆధ్యాత్మిక కేంద్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి నిత్యం సుదూర ప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారు. దీంతో పట్టణంలో రోజురోజుకి ట్రాఫిక్ సమస్య పెరుగుతుంది. దీనికి తోడు గతంలో ట్రాఫిక్ సిబ్బంది షిఫ్ట్ కి పదిమంది చొప్పున విధులు నిర్వహిస్తున్నారు. రోజురోజుకి పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యకు తగ్గట్టు సిబ్బంది లేక ప్రస్తుతం సీఐ ఎస్ఐ స్థాయి అధికారులే ట్రాఫిక్ కంట్రోల్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. గతంలో కుమారస్వామి తిప్ప వద్ద, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద వాహనాలను మళ్ళించడంతో బేరివారి మండపం మీదుగా దేవస్థానానికి వెళ్లేవారు. ట్రాఫిక్ సిబ్బంది సరిపడా లేకపోవడంతో కుమారస్వామి తిప్ప నుంచి వచ్చే వాహనాలు నేరుగా పెళ్లి మండపం మీదుగా దేవస్థానానికి వెళుతుండడంతో ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు. కావడంతో ముక్కంటి క్షేత్రానికి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో స్థానిక పెళ్లి మండపం వద్ద ట్రాఫిక్ ఎక్కువై సుమారు అరగంట పాటు వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు ఈ విధంగా ట్రాఫిక్ ఏర్పడడంతో ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. ఇకనైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకుని ట్రాఫిక్ సిబ్బందిని నియమించాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను
## పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కోనరావుపేట మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని, మండల పరిధిలో అర్హులైన 56 మంది లబ్ధిదారులకు రూ. 18 లక్షల 37 వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, "ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థికంగా వెనుకబడినవారు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు, అత్యవసర అవసరాల్లో ఉన్న కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో పెద్ద సహాయం అందిస్తోంది. ఈ నిధి ద్వారా ఎంతో మంది బాధితులు మళ్లీ సాధారణ జీవితాన్ని కొనసాగించేందుకు స్ఫూర్తిని పొందుతున్నారు. భవిష్యత్తులో మరింత మందికి వేగంగా, పారదర్శకంగా నిధులను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది," అని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజాప్రతినిధులు,అధికారులు, లబ్ధిదారులు,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ కుటుంబానికి ఈ నిధి అండగా నిలుస్తుందని ఆనందం వ్యక్తం చేశారు.

## జగిత్యాల జిల్లాలో పలువురు సీఐల బదిలీ

**ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి ఉత్తర్వులు జారీ**

**-జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ పెరుక కరుణాకర్**

**-జగిత్యాల రూరల్ సీఐగా దామెర సుధాకర్**




జగిత్యాల జిల్లా (ప్రశ్న న్యూస్) మల్టీ జోన్ 1 పోలీస్ ఎస్టాబ్లిష్ మెంట్ బోర్డు ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి జగిత్యాల జిల్లాలో పని చేస్తున్న పలువురు సీఐలను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. జగిత్యాల టౌన్ ఇన్స్ పెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న ఎస్.వేణుగోపాల్ ను హైద్రాబాద్ ఐజిపి కార్యాలయంలో రిపోర్టు చేయాలని, ఆయన స్థానంలో రామగుండం కమిషనరేట్ పరిధిలోఎస్బి ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న పెరుక కరుణాకర్ ను జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ గా నియమిస్తూ ఉతర్వులు జారీ చేశారు. అలాగే జగిత్యాల రూరల్ సీఐగా పని చేస్తున్న వై.కృష్ణారెడ్డిని హైద్రాబాద్ ఐజిపి కార్యాలయంలో రిపోర్టు చేయాలని, ఆయన స్థానంలో చెన్నూరు సర్కిల్ రామగుండం కమిషనరేట్ పరిధిలో పని చేస్తున్న దామెర సుధాకర్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# కండీషన్ వర్క్అవుట్ అవుతుందా?



ఇంకో పదకొండు రోజుల్లో విడుదల కాబోతున్న కుబేర కోసం అభిమానులు కౌంట్ డౌన్ మొదలుపెట్టేశారు. ధనుష్, నాగార్జున కలయికలో రూపొందిన ఈ మల్టీస్టారర్‌లో రష్మిక మందన్న హీరోయిన్. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం మీద ఇప్పటికే పాజిటివ్ ఫీడ్ బ్యాక్ ఉంది. మరీ పుష్ప రేంజ్ లో కాదు కానీ రిలీజయ్యాక ఇంకా బాగా కనెక్టవుతాయనే అభిప్రాయం మ్యూజిక్ లవర్స్‌లో ఉంది. అయితే కుబేరకి సంబంధించి ఇంకొంత వర్క్ పెండింగ్ ఉంది. దేవి పనిచేయాల్సిన బ్యాలన్స్ పూర్తవ్వలేదు. కానీ ఓటిటి సంస్థ అమెజాన్ ప్రైమ్ చేసుకున్న ఒప్పందం ఖచ్చితంగా జూన్ 20నే రిలీజ్ చేయాల్సిన పరిస్థితులు తలెత్తాయి. నిర్మాతలు సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్ రిక్వెస్ట్ చేసినా పనవ్వలేదు. ఒకవేళ జూలైకి వాయిదా వేయాలంటే ఏకంగా 10 కోట్లు తగ్గిస్తామని చెప్పడంతో వేరే మార్గం లేక ఆఘమేఘాల మీద కుబేరని పరుగులు పెట్టిస్తున్నారు. ఇదంతా సునీల్ స్వయంగా మా ప్రతినిధికిచ్చిన ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు. ఇప్పుడంతా ఓటిటిలు ఎలా ఆడమంటే అలా ఆడే పరిస్థితి వచ్చిందని, ఇంతకు ముందులా థియేటర్ బిజినెస్ ని నమ్ముకునే స్టేజి లేదంటున్న ఈ అగ్ర నిర్మాత కుబేర సైతం దీనికి మినహాయింపు కాలేదని చెప్పుకొచ్చారు. సినిమాలో విషయం ఉంటే ఎలా అయినా ఆడుతుందని కుబేర కూడా మెప్పిస్తుందని అన్నారు. సో ఇంత ఓపెన్ గా ఒక టాప్ ప్రొడ్యూసర్ ఓటిటిల పోకడ గురించి చెప్పడం విశేషమే. పెద్ద సినిమాల థియేటర్ రిలీజ్ డేట్లు డిజిటల్ కంపెనీల అగ్రిమెంట్ల ప్రకారమే ఉంటున్నాయని గత ఏడాదికి పైగా వినిపిస్తూనే ఉంది. కానీ ఎవరూ దీని గురించి బహిరంగంగా మాట్లాడింది లేదు. సునీల్ నారంగ్ మాత్రం చాలా స్పష్టతతో ఉన్నారు. సినిమా ఫలితాలు ఎవరూ ముందే ఊహించలేమని, క్యాబ్ ఓటిటిల మీద అతిగా ఆధారపడటం మొదలయ్యాక బిజినెస్ స్వరూపమే మారిపోయిందని, ఎవరినీ నిందించలేని దీనస్థితి

# టాలీవుడ్ క్రేజీ క్లాష్ వద్దంటున్న బయ్యర్లు



రేపు అఖండ 2 తాండవం టీజర్ రాబోతోంది. విశ్వసనీయ సమాచారం మేరకు అందులో విడుదల తేదీ సెప్టెంబర్ 25 ఉందట. షూటింగ్ ప్రారంభమైనప్పుడు ప్రకటించిన తేదీకే కట్టుబడుతున్నారు. ఇటీవలే ఓజి కూడా అదే డేట్ ని చెప్పేసుకుంది. అంటే బాలయ్య, పవన్ కళ్యాణ్ క్లాష్ తప్పకపోవచ్చు. అయితే బయ్యర్లు మాత్రం ఈ ఫేస్ ఆఫ్ ని కోరుకోవడం లేదు. ఎందుకంటే సంక్రాంతిలాగా దసరా పండగ భీభత్సమైన సీజన్ కాదు. సెలవులు ఉంటాయి కానీ సంక్రాంతి లాగా జనాలు నగరాలు వదిలి స్వంత ఊళ్లకు వెళ్లేంత సీన్ ఎక్కువగా ఉండదు. ఆ కారణంగానే రెండు పండగల మధ్య నమోదయ్యే నెంబర్లలో తేడా ఉంటుంది. ఒకవేళ నిజంగా అఖండ 2, ఓజి కనక తలపెడితే ఒక్కో సెంటర్లో ఒక్కోలా ఒకరిమీద మరొకరి ప్రభావం ఖచ్చితంగా ఉంటుంది. బిసి సెంటర్స్ లో బాలయ్య డామినేషన్ ఉండొచ్చు. నైజాం లాంటి ప్రాంతాల్లో పవన్ కళ్యాణ్ యుఫోరియా మాములుగా ఉండదు. చిన్న కేంద్రాల్లో రెండు మూడు స్క్రీన్లే అందుబాటులో ఉంటాయి. వాటిలో షోలు సర్దుబాటు చేయడం పెద్ద సమస్యగా మారుతుంది. సంక్రాంతికి మేనేజ్ చేయడం వేరు కానీ దసరాకి సీన్ మారిపోతుంది. 14 రీల్స్, డివివి ఎంటర్ టైన్మెంట్స్ వరస చూస్తుంటే ఎవరూ తగ్గేలా లేరని ట్రేడ్ వర్గాల్లో వినిపిస్తోంది. రేపు సాయంత్రం అఖండ 2 క్లారిటీ రానుంది. ఒకవేళ కాంపిటీషన్ అనివార్యమైతే మాత్రం సీన్ రసవత్తరంగా మారిపోతుంది. కూటమి డిప్యూటీ సిఎం వర్సెస్ కూటమి ఎమ్మెల్యే పరస్పరం కవ్వించుకోవాల్సి ఉంటుంది. ఇంతకీ క్షేత్ర స్థాయిలో ఈ దిశగా నిర్ణయం జరుగుతోందనే సంగతి పవన్ కళ్యాణ్, బాలయ్యలకు తెలుసో లేదోననే అనుమానాలు తలెత్తుతున్నాయి. అఖండ 2 షూటింగ్ కీలక దశకు చేరుకుంది. జార్జియా షెడ్యూల్ లో ముప్పాతిక శాతం పూర్తయినట్టేనని సమాచారం. ఓజిలో తన భాగం పవన్ ఫినిష్ చేశాడు. పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఊపందుకున్నాయి. బోయపాటి శీను, సుజిత్ లు వేగం విషయంలో నువ్వా నేనాని పరుగులు పెట్టేలా ఉన్నారు.

# 'పయనం' ప్రారంభం

రోటి కపడా రొమాన్స్ చిత్రంతో కథానాయకుడిగా తనకంటూ ఓ గుర్తింపు పొందిన సుప్రజ్ హీరోగా, 'జనక అయితే గనక' చిత్రంలో తన అభినయంతో మెప్పించిన సంగీర్తన విపిన్ నాయికగా నటిస్తున్న నూతన చిత్రం 'పయనం' ఆదివారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ఛాయచిత్రాలు పతాకంపై చందురామ్ దర్శకత్వంలో స్వర్ణ కమల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హీరో, హీరోయిన్లపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ కొరియోగ్రాఫర్ రఘు మాస్టర్ క్లాప్ నివ్వగా, నటుడు, సంగీత దర్శకుడు రఘు కుంచె కెమెరా స్విచాన్ చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ.. 'ఇదొక కొత్త కాన్సెప్ట్‌తో రూపొందిస్తున్న చిత్రం.. డ్రామా సస్పెన్స్ థ్రిల్లర్‌గా తెరకెక్కనున్న ఈ



చిత్రంలో ఆడియన్స్‌ను సర్‌ప్రైజ్ చేసే అంశాలు చాలా ఉంటాయి. అవసరాల శ్రీనివాస్ మా చిత్రంలో ఓ ముఖ్యపాత్రలో కనిపిస్తారు. అంతేకాదు ప్రతి పాత్ర ఎంతో సహజంగా ఉంటుంది' అని అన్నారు. నిర్మాత మాట్లాడుతూ.. "ఈతరం ప్రేక్షకులు మెచ్చే అంశాలతో రూపొందుతున్న ఓ వైవిధ్యమైన చిత్రమిది. మంచిర్యాల, తమిళనాడు, ఒరిస్సా పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణ పూర్తిచేస్తాం' అని తెలిపారు.

# లేడీ మాఫియా డాన్‌గా



బాలీవుడ్‌లో 'అక్క' అనే వెబ్ సిరీస్‌లో నటిస్తున్నది మహానటి కీర్తి సురేశ్. ఇందులో ఈమె ఓ మాఫియా డాన్‌గా కనిపిస్తుందట. రీసెంట్‌గా ఈ విషయంపై బాలీవుడ్ మీడియా కీర్తి సురేష్‌ని ప్రశ్నించింది. కీర్తి మాట్లాడుతూ 'ఇదొక ఛాలెంజింగ్ రోల్. నటిగా నాకు మాత్రమే ఇలాంటి పాత్రలు దక్కడం అదృష్టం. ఇందులో నా గెటప్, శారీరక భాష పెక్యులర్‌గా ఉంటాయ్. దర్శకుడు ధర్మరాజ్ శెట్టి అద్భుతమైన కాన్సెప్ట్‌తో 'అక్క'ను తీర్చిదిద్దుతున్నారు. కథానుగుణంగా రాధికా ఆప్టే ఈ సిరీస్‌కి కథానాయిక. మరి 'అక్క' ఎవరు? అనే విషయం మాత్రం సస్పెన్స్.' అంటూ అందంగా నవ్వేసింది కీర్తి సురేశ్. ప్రతిష్టాత్మక యష్ రాజ్ ఫిల్మ్స్ పతాకంపై ఈ సిరీస్ రూపొందుతున్నది.

# మానవత్వం వున్న వ్యక్తి అమితాబ్

సౌత్ ఇండియన్ లెజెండరీ నటీమణుల్లో శోభన ఒకరు. 80వ దశకం నుంచి సినిమాల్లో నటిస్తూ ఎన్నో అద్భుతమైన పాత్రలు పోషించారామె. 'మణిచిత్రతాళు' సహా ఆమె అద్భుత అభినయానికి ఉదాహరణగా నిలిచే సినిమాలు చాలానే ఉన్నాయి. మాతృభాష మలయాళం అయినా.. తెలుగు, తమిళం, హిందీ.. ఇలా అనేక భాషల్లో నటించి దేశవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్నారు శోభన. అలాంటి నటిని ఓ సినిమా సెట్లో చేదు అనుభవం ఎదురైందట. షూటింగ్ జరుగుతున్న చోట పెద్ద సంఖ్యలో జనం ఉండగా.. చెట్టు వెనక్కి వెళ్లి దుస్తులు మార్చుకోమని ఆమెకు చెప్పారట. ఇది అమితాబ్ బచ్చన్ పక్కన తాను జోడీగా నటించిన సినిమా సందర్భంగా జరిగినట్లు ఆమె తెలిపారు. ఐతే ఆ సమయంలో అమితాబ్ జోక్యం చేసుకుని ఇబ్బందిని సరి చేసినట్లు ఆమె వెల్లడించారు. ఈ అనుభవం గురించి శోభన ఏమన్నారంటే.. "అమితాబ్ ఎంతో మంచి వ్యక్తి. ఆనాటి నుంచి ఈనాటి వరకు ఆయన ఏమీ మారలేదు. గొప్ప మానవత్వం ఉన్న వ్యక్తి ఆయన. నేను ఇటీవల ఆయనతో కలిసి 'కల్కి' సినిమా చేశాను. దీని కంటే ముందు చాలా ఏళ్ల కిందట



ఆయన పక్కన కథానాయికగా నటించాను. ఆ సినిమా కోసం ఒక పాట చేశాం. అందులో భాగంగా నేను చాలాసార్లు దుస్తులు మార్చుకోవాల్సి వచ్చింది. ఆ పాట చిత్రీకరణ అహ్మదాబాద్‌లో జరుగుతుండగా.. అమితాబ్ గారిని చూసేందుకు చాలామంది అభిమానులు వచ్చారు. వాళ్లంతా అక్కడ ఉండగా.. నేను డ్రెస్ మార్చుకోవడం కోసం కారవాన్ ఎక్కడ అని అడిగాను. దీంతో టీం సభ్యుల్లో ఒకరు.. 'ఆమె కేరళ నుంచి వచ్చింది. అక్కడి వాళు దేనికైనా సర్దుకుపోతారు. ఆమె చెట్టు వెనక్కి వెళ్లి దుస్తులు మార్చుకుంటుందిలే' అన్నారు. ఆ మాటను వాకీ టాకీ ద్వారా అమితాబ్ బచ్చన్ విన్నారు. తన కారవాన్ నుంచి బయటికి వచ్చి ఆ వ్యక్తి మీద తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తర్వాత తన కారవాన్ నాకు ఇచ్చారు. ఇప్పటికీ ఆయనేమీ మారలేదు. 'కల్కి' కోసం అమితాబ్‌తో మరోసారి కలిసి పని చేశాను. ఎవరైనా తన దగ్గరికి వస్తే లేచి నిల్చుని విష్ చేసేవారు. మీరు అలా చేయాల్సిన అవసరం లేదన్నా వినేవారు కాదు" అని శోభన వెల్లడించింది.

# ఆయ్ హీరో జోరుకు రాజావారి బ్రేకు



మూడు సినిమాలు, క్యామియో చేసిన మరో మూవీ ఇలా వరసగా అన్నీ హిట్టయిన హీరోగా నితిన్ నార్నె మంచి ఊపులో ఉన్నాడు. జూనియర్ ఎన్టీఆర్ బావమరిది బ్రాండ్ తో వచ్చినప్పటికీ కొంచెం కొత్తగా ఆలోచిస్తూ యూత్ ఫుల్ ఎంటర్ టైనర్లతో బండి లాగిస్తున్నాడు. మ్యాడ్, ఆయ్, మ్యాడ్ స్క్వేర్ తో పాటు అతిథిగా కనిపించిన సింగిల్ బాక్సాఫీస్ దగ్గర సూపర్ హిట్ ఫలితాలు అందుకున్నవే. నటన పరంగా ఇంకా మెరుగు పడే స్టేజిలో ఉన్న ఈ కుర్రాడి మొదటి చిత్రం వీటిలో ఏదీ కాదు. శ్రీశ్రీశ్రీ రాజావారుని ఎప్పుడో మూడేళ్ళ క్రితం మొదలుపెట్టి ఓ రెండు సంవత్సరాలు ల్యాబులో పెట్టి ఇటీవలే రిలీజ్ చేసి థియేటర్లకు తీసుకొచ్చారు. ఈ సినిమా ప్రమోషన్లకు నితిన్ నార్నె ముందు నుంచి దూరంగానే ఉన్నాడు. దర్శకుడు సతీష్ వేగ్నేశ టీమ్ తో పాటు ఆర్టిస్టు రావు రమేష్ ని వెంటేసుకుని ఓ రెండు ఇంటర్వ్యూలు చేశారు అవేవి పనవ్వలేదు.

అసలిది రిలీజైన సంగతే జనాలకు రిజిస్టర్ కాలేదు. శతమానం భవతి లాంటి నేషనల్ అవార్డు సినిమా తీసిన డైరెక్టర్ కి ఇలాంటి రెస్పాన్స్ రావడం విచిత్రమే. విపరీతంగా సిగరెట్లు తాగే అలవాటున్న ఓ కుర్రాడు ప్రేమ కోసం దాన్ని మానేయాల్సిన ఛాలెంజ్ స్వీకరిస్తే ఏమవుతుందనే పాయింట్ చుట్టూ శ్రీశ్రీశ్రీ రాజావారు తిరుగుతుంది. ఆ మధ్య కార్తికేయ ఇదే తరహాలో 90 ఎంఎల్ చేసి దెబ్బ తినడం ఆడియన్స్ కి గుర్తే. మొత్తానికి సక్సెస్ ఫుల్ ట్రాక్ రికార్డు కొనసాగిస్తూ వచ్చిన నితిన్ నార్నె కెరీర్ లో మొదటి భారీ ఫ్లాపు అఫీషియల్ గా రికార్డు అయిపోయింది. వాస్తవానికి ఇది రిలీజ్ కాకూడదనే తను కోరుకున్నాడట. రిజల్ట్ ముందే ఊహించి పబ్లిసిటీకి దూరంగా ఉండటానికి కారణం అదే కావొచ్చు. అయినా తొలి సినిమా ఎంపికలో కుర్రాళ్ళు జాగ్రత్తలు తీసుకోకపోతే ఏమవుతుందో చెప్పడానికి శ్రీశ్రీశ్రీ రాజావారు మంచి ఉదాహరణ. దీనికి ఎంత వీక్ ఓపెనింగ్ వచ్చిందంటే మొదటి రోజే కొన్ని చోట్ల అన్ని షోలు వేయలేకపోయారు. జనం లేక క్యాన్సిలైన బాపతే ఎక్కువట. కంటెంట్ బాలేకపోతే కమల్ కే తిరస్కారం తప్పలేదు. ఇక నితిన్ నార్నె ఎంత.

# 'శంబాల' రహస్యం ఏమిటి?



హీరో ఆది సాయి కుమార్ నటిస్తున్న సూపర్ నేచురల్ థ్రిల్లర్ 'శంబాల: ఎ మిస్టికల్ వరల్డ్'. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్ పై రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రానికి యుగంధర్ ముని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో అర్చన అయ్యర్, స్వాసిక, రవివర్మ, మధునందన్, శివకార్తీక్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇటీవల విడుదలైన 'శంబాల' మేకింగ్ వీడియోతో మేకర్స్ అంచనాలు పెంచేశారు. తాజాగా ఈ చిత్ర టీజర్‌ను రిలీజ్ చేశారు. 'ఈ విశ్వంలో అంతు పట్టని రహస్యాలెన్నో ఉన్నాయి.. సైన్స్‌కి సమాధానం దొరకనప్పుడు మూఢ నమ్మకం అంటుంది.. అదే సమా ధానం దొరికితే అదే తన గొప్పదనం అంటుంది'.. 'పంచ భూతాలని శాసిస్తోందంటే ఇది సాధారణమైనది కాదు.. దీని ప్రభావం వల్ల మనం ఎలాంటి పరిస్థితుల్ని ఎదుర్కోవాల్సి వస్తుందో ఊహించలేం'.. 'ఇప్పుడు ఈ రక్కసి క్రీడను ఆపాలంటే'.. అంటూ వచ్చిన వాయిస్ ఓవర్.. చూపించిన డైలాగ్స్‌తో సినిమా రేంజ్ ఏంటో అందరికీ అర్థం అవుతోంది. ఇందులో ప్రవీణ్ కే బంగారి అందించిన విజువల్స్, శ్రీచరణ్ పాకాల ఇచ్చిన బీజీఎం అన్నీ కూడా నెక్స్ట్ లెవెల్లో ఉన్నాయి. పాన్ ఇండియన్ మూవీకి సరిపడా సబ్జెక్ట్, కంటెంట్ ఉందని ఈ టీజర్ చెప్పకనే చెప్పింది. ఇక ఇందులో అంతరిక్షం నుంచి ఏదో ఒక అతీంద్రియ శక్తి ఉన్న ఉల్క, రాయి లాంటిది ఓ గ్రామంలో పడటం.. దాని ప్రభావంతో ఊర్లోని జనాలు చనిపోవడం, వింతగా ప్రవర్తించడం జరుగుతుంటుంది. దాన్ని ఛేదించేందుకు హీరో రావడం.. ఓ ఊరితో పోరాటం చేయడం వంటి ఆసక్తికరమైన అంశాలతో ఈ సినిమా ఉంటుందని టీజర్ చూస్తే అర్థం అవుతోంది. ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. త్వరలోనే రిలీజ్ డేట్‌ని మేకర్స్ అనౌన్స్ చేస్తారు.

# మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అరాచకం...

**ప్రజలకు ఇబ్బంది పెడుతున్న సదరు వ్యక్తి...**

**ఏ పార్టీ అధికారంలో ఉంటే అందులో నుండే అరాచకం..**

**ముందు నుండే సదరు వ్యక్తిపై విమర్శలు...**

**పనులు చేపిస్తానని... వసూళ్లకు పాల్పడినట్లు ఆరోపణలు?**




పురపాలక సంఘ కార్యాలయం :: మంథని,
జిల్లా : పెద్దపల్లి
ఫైల్ నెం : G1/RTI/535/2025
తేది : 24.04.2025

మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మున్సిపల్ పరిధిలోని ఎరుకల గూడెంలో ఓ మాజీ వైస్ చైర్మన్ అరాచకాలకు అంతు లేకుండా పోతుంది.అంతా ఇంతా కాదు... ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ కండువా వేసుకొని అక్రమాలకు పాల్పడుతున్నాడనీ పలు ఆరోపణలు విమర్శలు వెలువడుతున్నాయి. ఎరుకల గూడెంలో అక్రమంగా డ్రైనేజ్ పై కాంపౌండ్ నిర్మాణం చేసుకొని ఆక్రమించుకున్నాడు. దీనిపై కాలనీకి చెందిన కొందరు ఫిర్యాదు కూడా చేశారు. ఈ మధ్య కాలంలో ఈ ఫిర్యాదు పై మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక చొరవ తీసుకొని జెసీబీ సహాయంతో కూల్చి వేయడం జరిగింది.ఇదే కాకుండా రోడ్డుకు అడ్డంగా పైప్ లైన్ వేసి డ్రైనేజీ మురికి నీరు రోడ్డు పైకి రావడంతో దుర్వాసన వెదజలుతూ ఈగలు దోమలతో స్థానిక కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.

ప్రజలను ఇబ్బంది పెడుతున్న సదరు వ్యక్తి... ఏ పార్టీ అధికారంలో ఉంటే అందులో నుండే అరాచకం సృష్టిస్తున్నాడు. ఇతనిపై ముందు నుండే సదరు వ్యక్తిపై ఎన్నో విమర్శలు ఉన్నాయి.కొందరి దగ్గర పనులు చేపిస్తానని... డబ్బులు తీసుకొని వసూళ్లకు పాల్పడినట్టు కూడా ఇతనిపై ఎన్నో ఆరోపణలు కూడా ఉన్నాయి.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ఇతనిపై చర్యలు తీసుకొని డ్రైనేజ్ పైప్ లైన్ తొలగించి ప్రజలకు కలుగుతున్న ఇబ్బందుల నుండి కాపాడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**- నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ విద్యా సంస్థలు**

**- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు**

**- బత్తుల మహేందర్ యాదవ్ డిమాండ్**



వేములవాడ, (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో ప్రభుత్వ అనుమతి లేకుండా పుట్టగొడుగుల్లా ఏర్పడుతున్న ప్రైవేట్ పాఠశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం వేములవాడ మండల విద్యాధికారి (ఎంఈఓ) బన్నాజీ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్ యాదవ్ మాట్లాడుతూ "ఒక పాఠశాల పేరుతో అనుమతి తీసుకొని పాఠశాల పేరుతో పాఠశాలలు నడుపుతూ విద్యను వ్యాపారంగా మార్చుకుంటున్నారు. షిఫ్టింగ్ పర్మిషన్ లేకుండా కొత్త భవనాల్లో బోర్డులు పెట్టి విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారు" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం అనుమతి,నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అనుమతి లేని పాఠశాలల బోర్డులను తక్షణమే తొలగించాలని,ఇటువంటి అక్రమ విద్యా సంస్థల యజమానులపై కఠిన చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో వారి వెంట వేములవాడ నియోజకవర్గం అధ్యక్షులు మొగిలి కరుణాకర్, మండల అధ్యక్షులు పార్వతి, నాయకులు మహేష్, ఈర్లపల్లి హరీష్, బండారు గవాస్కర్ తదితర బీసీ సంఘం నాయకులు ఉన్నారు.

## ప్రభుత్వ స్కూళ్లలో ప్రవేశాలు పెంచేందుకే బడి బాట

**- సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**



మంథని (ప్రశ్న న్యూస్) ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకే ప్రభుత్వం బడి బాట కార్యక్రమం నిర్వహిస్తుందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మంథని మండలం పుట్టపాక ప్రాథమిక పాఠశాల అద్వర్యంలో సోమవారం గ్రామంలో నిర్వహించిన బడి బాట కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి గ్రామస్తులకు అవహగాహన కల్పించారు. ప్రతీ ఇంటికి తిరుగుతూ పిల్లల తల్లి తండ్రుల్లో చైతన్య%శీ% తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ,'బడి ఈడు పిల్లలందర్నీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడానికే ప్రభుత్వం బడిబాట నిర్వహిస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన విద్యార్థులకు నోట్‌బుక్స్, యూనిఫామ్స్ పంపిణీ, తదితర వాటిని ఉచితంగా అందిస్తుందని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేలా ప్రతీ ఒక్కరు కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని అన్నారు విద్యాపరంగా కృషి చేస్తున్న ఆయన ఆశయాలకనుగుణ%శీ% గా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు విద్యా బోధన చేస్తున్నారని, కావున పిల్లల తల్లిదండ్రులు విద్యార్థులను ప్రవేట్ పాఠశాలల్లో కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాలకు ఎఫ్ ఎల్ ఎన్ చాంపియన్ షిప్ అవార్డు రాగా దాన్ని కొత్త శ్రీనివాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శేషయ్య, ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్, పంచాయతి కార్యదర్శి సరిత, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు, సిఏలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు

## సొంతింటి కల సాకార దిశగా
# కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం

**- స్థానిక 21వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) ప్రతీ నిరుపేద కుటుంబానికి కూడు,గూడు అందించడమే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్థానిక నేతలు స్పష్టం చేశారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని 21వ వార్డులో సోమవారం ఉదయం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, "ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి నిధులు రావని తప్పుడు ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్,భాజపా నేతల మాటలను ప్రజలు నమ్మవద్దని,ఎవరూ అధైర్యపడవద్దని,ఇంటి నిర్మాణానికి నిధులు ఇప్పించే బాధ్యత మాపై ఉందని హామీ ఇచ్చారు.స్థానిక శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నేతృత్వంలో లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు నేరుగా జమవుతాయని, ఈలోగా భూమిపూజ చేసుకొని ఇళ్ల నిర్మాణాన్ని వేగంగా ప్రారంభించాలని సూచించారు. వచ్చే దసరా నాటికి గృహప్రవేశం చేసుకునేలా ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటికి రూ. 5 లక్షల సహాయం నాలుగు దశల్లో అందించబడుతుందని, ఇందుకోసం ఎలాంటి దళారీ వ్యవస్థ అవసరం లేదని స్పష్టం చేశారు. "ఇంటి నిర్మాణ పురోగతిని బట్టి పారదర్శకంగా నిధులు విడుదల అవుతాయి. ఒక్క రూపాయి కూడా ఎవరికి ఇవ్వాల్సిన అవసరం లేదు," అని భరోసా కల్పించారు. ప్రతిపక్ష పార్టీలు "కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆదరణ లేదని" తప్పుడు ప్రచారం చేస్తున్నాయని, ప్రజలు ఈ విధమైన కుట్రలపై అప్రమత్తంగా ఉండాలని నేతలు అన్నారు. "ఈసారి ఎన్నికల్లో వారికి తగిన బుద్ధి చెప్పాలి," అని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాయకులు చిలుక రమేష్, కూరగాయల కొమరయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కోయల్కార్ మస్తాన్, కూర దేవయ్య, వికలాంగుల నాయకులు జోగిని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ పట్టాభిషేక మహోత్సవం



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ రూరల్ మండలంలోని జయవరం గ్రామంలో సోమవారం చత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేక మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న వారు మాట్లాడుతూ ా "చత్రపతి శివాజీ మహారాజ్ 1674 సంవత్సరంలో జ్యేష్ఠ శుద్ధ త్రయోదశి రోజున రాయఘడ్ కోటలో వేద మంత్రోచ్చారణల మధ్య 'చత్రపతి' బిరుదుతో పట్టాభిషిక్తుడయ్యారు. తన పాలనలో మతమార్పిడులను, గో హత్యలను అడ్డుకొని, హిందూ ధర్మాన్ని, సంస్కృతిని, హిందూ ప్రజలను పరిరక్షించిన మహావీరుడిగా చరిత్రలో నిలిచారు. అందుకే ఈ పట్టాభిషేక దినోత్సవాన్ని 'హిందూ సామ్రాజ్య దినోత్సవం'గా ఉత్సాహంగా జరుపుకుంటారు," అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా శివాజీ మహారాజ్ గౌరవార్థంగా దేశభక్తి గీతాలు ఆలపించారు.

## కోడెలను వ్యవసాయ ఆధారిత పనులకే వినియోగించాలి

**- జిల్లా కలెక్టర్ : సందీప్ కుమార్ ఝా**

**- తిప్పాపూర్ గోశాలలో కోడెల 100 జతల పంపిణీ**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) గోశాల లో పంపిణీ చేసే కోడెలను వ్యవసాయ అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. సోమవారం సాయంత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలలో దరఖాస్తు చేసుకున్న రైతులకు 100 జతల కోడెలను 200 జీవాలను అధికారులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోశాల నుంచి పంపిణీ చేసే కోడెలను కేవలం వ్యవసాయ అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేశారు. వాటిని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కోడెల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ కోడెల స్థితిగతులపై ఆరా తీస్తారని తెలిపారు. కోడెలను పొందిన రైతులు వాటి సంరక్షణ బాధ్యతను పక్కాగా చూడాలని సూచించారు. వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి సంరక్షించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ వినోద్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం,పశు వైద్యాధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీ మేరకు
## గ్రామ పంచాయతీ కార్మిక సమస్యలు పరిష్కరించాలి

**- ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి : కడారి రాములు**



వేములవాడ, (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ ఆర్ అండ్ ఆర్ కాలనీలో గ్రామ పంచాయతీ కార్మిక సమస్యలపై సోమవారం జరిగిన సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు మాట్లాడుతూ "గ్రామ పంచాయతీ కార్మికులకు గత రెండు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న వేతనాలను విడుదల చేయాలి," అని డిమాండ్ చేశారు.అదేవిధంగా, గ్రామ పంచాయతీలకు చెందిన ట్రాక్టర్లకు బీమా (ఇన్సూరెన్స్) చేయాలన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, నేషనల్ పే స్కేల్ ప్రకారం కనీసం రూ. 26,000 వేతనం ఇవ్వాలని కోరారు. గ్రామాల్లో జనాభా ప్రకారం సిబ్బందిని పెంచడం, ప్రతి నెలా వేతనాలు చెల్లించడం, ఈఎస్ఐ,పీఎఫ్ వంటి హక్కులు కల్పించడం తప్పనిసరి అన్నారు."గత అసెంబ్లీ ఎన్నికల కు ముందు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చింది. కానీ అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచినా ఇంకా పరిస్థితిలో మార్పు లేదు. తక్షణమే చర్యలు తీసుకోకపోతే ఉద్యమాన్ని ముమ్మరం చేస్తాం," అని హెచ్చరించారు.కార్మికుల రక్షణకు సేఫ్టీ బూట్లు, గ్లౌస్‌లు, హెల్త్ కార్డులు అందించాలి. ప్రమాద భీమా కింద ప్రతి కార్మికునికి రూ. 25 లక్షల వరకు భద్రత కల్పించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీ జిల్లా కన్వీనర్ దుండ్రపల్లి రవీందర్, దుండ్రపల్లి లక్ష్మణ్, ఈసరి దేవయ్య, కురుమ గుండయ్య, నల్గొండ ఎల్లయ్య, గుడికందుల రమేష్, రాజయ్య, పరమేశ్, నాగరాజు, వెంకటేష్,లచ్చన్న, ల్మల్లయ్య, మెతుకు లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మేడ్చల్ ఇండస్ట్రీస్ లో శ్రీనాథ్ స్పిన్నింగ్ మిల్ సమీపంలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం అయింది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం ఈనెల 5 న రాత్రి 8 గంటల సమయంలో డయల్ 100 ద్వారా శ్రీనాథ్ స్పిన్నింగ్ మిల్ వద్ద గుర్తుతెలియని మృతదేహం పడినట్లు సమాచారం అందిందని పేర్కొన్నారు. పోలీసులు వెంటనే ఘటన స్థలానికి వెళ్లి చూడగా 55 సంవత్సరాల నుండి 62 సంవత్సరాల మధ్య వయసు గల వ్యక్తి మరణించి ఉన్నట్టు గుర్తించారు. బూడిద రంగు చొక్కా, స్కై బ్లూ షార్ట్ ధరించి ఉన్నాడని ఎస్సై అశోక్ తెలిపారు. మృతుడు ఆరోగ్య సమస్యలు, ఇతర సమస్యల వల్ల చనిపోయి ఉంటాడని ఎస్ఐ పేర్కొన్నారు. ప్రస్తుతం మృతదేహం గాంధీ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించామని తెలిపారు. ఈ మృతుని ఆచూకీ తెలిసినవారు మేడ్చల్ పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని కోరారు.

## అక్రమ ఇసుక రవాణాపై చర్యలు
# ట్రాక్టర్ స్వాధీనం- జరిమానా

**- మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ : మనోజ్**




బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలంలోని మాన్వాడ గ్రామం నుంచి కొదురుపాకకు సోమవారం అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను కొదురుపాక గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్న నేపథ్యంలో గమనించి,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మనోజ్ తన సిబ్బందితో వెంబడించి గ్రామ శివారులో టీఎస్ 23 టి 2985 నెంబర్ గల ట్రాక్టర్ ను పట్టుకొని తహశీల్దార్ కార్యాలయానికి తరలించి, సదరు ట్రాక్టర్ యజమానికి రూ.5 వేలు జరిమానా విధిస్తున్నట్లు, ఇదే తరహాలో మళ్లీ అక్రమ రవాణా జరిగితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని రెవెన్యూ ఇన్స్పెక్టర్ మనోజ్ హెచ్చరించారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం




మేడ్చల్ (ప్రశ్న న్యూస్) గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని 11 కెవి రెడ్డి నగర్ ఫీడర్, 11 కెవి గోద్రెజ్ ఫీడర్, 33/11 కె.వి కండ్లకోయ ఎస్ఎస్ నుండి 11 కెవి కండ్లకోయ ఫీడర్ లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని గుండ్ల పోచంపల్లి విద్యుత్ శాఖ ఏ ఈ విజయకుమార్ తెలిపారు. దీనివల్ల ఉదయం 11 గంటల నుండి 5 గంటలపాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. విద్యుత్ అంతరాయం కలిగే ప్రాంతాలు గుండ్ల పోచంపల్లి పరిధిలోని గోద్రెజ్ ఇండస్ట్రీస్, కె.వి రెడ్డి నగర్, మై పి విలాస్, అంతం విలాస్, కండ్లకోయ, కండ్లకోయ గ్రామము, రైల్వే ట్రాక్ రోడ్డు, సుతారిగూడ లో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, ఇందుకు వినియోగదారులు సహకరించాలని ఏఈ కే విజయ్ కుమార్ తెలిపారు.

# మూసాపేట్ టౌన్ ప్లానింగ్‌లో అసమర్థ అధికారులు

## కేపిహెచ్ బి కాలనీ డివిజనులో అడ్డగోలుగా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు

- ఫుట్ పాత్ ను ఆక్రమించిన షెడ్డు నిర్మాణం పై చర్యలు శూన్యం
- అక్రమ షెడ్డులో హెూటల్ ఓపెన్ అయిపోతే సక్రమం అవుతాదా.?
- ప్రజా ప్రతినిధుల పేర్లు, ఫోటోలు వాడుకుని పబ్బం గడుపుతున్న అక్రమ నిర్మాణదారులు
- భరి తెగించి బజాట్లో నిల్చుని అంగరంగ వైభవంగా ప్రారంభ అయిన అక్రమ షెడ్లు ఆకాశాన్ని అంటుంతున్న భారీ అక్రమ భావనలు








**కూకట్ పల్లి (ప్రశ్నన్యూస్)** కేపిహెచ్ బి కాలనీ డివిజన్ లో అక్రమ షెడ్లు, అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపు లేకుండా పోతోంది.కమర్షియల్ ఏరియా హాస్టల్ లు ఆఫసుల తో రద్దీ గా ఉండే ప్రాంతం కావడం తో ఎలాంటి వ్యాపారాలు అయిన మూడు పువ్వులు ఆరు కాయలు గా కొనసాగుతాయి. దీన్నే అదునుగా చేసుకొని కొంతమంది వ్యాపారాలు నిబంధనలకు విరుద్ధంగా ఇనుము ను ఉపయోగించి అక్రమ షెడ్లు నిర్మించి హెూటల్లు నిర్మించి డ్రైనేజీ, ట్రాఫిక్ సమస్యలకు కారణం అవుతూ ఫుట్ పాత్ ను ఖాబ్జా చేసి, స్థానిక ప్రజా ప్రతినిధుల పేర్లు, ఫోటోలు వాడుకొని అక్రమ నిర్మాణదారులు అడ్డగోలు గా అక్రమ నిర్మాణాలు కడుతు అమాయకులకు అమ్ముకొని అడ్డగోలు సంపాదనకు అలవాటు పడ్డారు. ఇలాంటి తంతు ఒక్క 23 సర్కిల్ లోనే ఎక్కువగా కనిపిస్తుంటుంది. ఈ ఒక్క సర్కిల్ లోనే ఇంత అక్రమ నిర్మాణాలు ఎందుకు జరుగుతున్నాయి అంటే చాలా రకాల అనుమానాలకు దారి తీస్తుంది టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణదారులు ఒక్కటేయ్యారా, ప్రజా ప్రతినిధుల ఫోటోలు చూసి పేర్లు విని భయపడుతున్నారా,వేరే లావాదేవీలకు అలవాటు పడ్డారా అని జనాలు గుసగుసలాడుకుంటున్నారు. అక్రమ షెడ్డుపై అధికారుల దృష్టికి తెస్తే ఓపెన్ అయింది కదా అంటూ దాటేస్తున్నారు అయిన అధికారులను మేనేజ్ చేసి ఓపెనింగ్ చేసుకుంటే అక్రమ షెడ్డు సక్రమం అవుతుందా అని జనాలు అశ్చర్యని కి గురవుతున్నారు.

దానికి నిదర్శనమే కేపిహెచ్ బి డివిజన్ 5వ ఫేజ్ లో జగన్ గురూజీ ఆశ్రమం పక్కన బరితెగించి బజాట్లో నిల్చుని ఇటీవల ఓపెన్ అయిన అక్రమ షెడ్డులో ప్రారంభం అయిన నేలవల్లి కిచెన్ హెూటల్ ఒకటి నిదర్శనం. నిబంధన లకు విరుద్దంగా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణలు మాత్రం లెక్కేలేదు వందల అక్రమ నిర్మాణాలు జరిగి,ఇంకా ఎన్నో నిర్మాణాలు జరుగుతున్నా ఎలాంటి చర్యలు లేకపోవడం తో మన టౌన్ ప్లానింగ్ విభాగం అధికారుల పనితీరు ఏ లెవెల్ లో ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వాలు ఎన్ని రకాల చట్టాలు తెచ్చిన ఈ అక్రమ నిర్మాణాలు ఆగటం లేకపోవడం అధికారుల పనితీరు పై ప్రజలు అసహనానికి గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అట్టి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుని అక్రమ నిర్మాణ దారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటే జనాలకు సిస్టమ్ పై కాస్తో కూస్తో నమ్మకం పేరుగుతుంది లేకపోతే ఒకరిని చూసి ఇంకోకరు ఇలానే తయారయ్యి వ్యవస్థ మరింత చెడిపోయే అవకాశాలు ఉన్నాయి.

# బత్తినయ్య స్వామిని దర్శించుకున్న సినీ నటుడు మోహన్ బాబు



**శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్)** సినీ నటులు మోహన్ బాబు ,మంచు విష్ణు తో కలసి బత్తినయ్య స్వామిని దర్శించుకున్న కోలా ఆనంద్ కన్నప్ప సినిమా పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమవుతున్న సందర్భంగా సినీ నటులు మాజీ రాజ్యసభ సభ్యులు మోహన్ బాబు, మంచు విష్ణు తో కలిసి శ్రీకాళహస్తికి దగ్గరగా ఉన్న ముసలి పేడు గ్రామం నందు ఉన్న బత్తినయ్య స్వామి ఆలయాన్ని దర్శించి స్వామి వారికి పూజలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోలా ఆనంద్ ప్రసాద్ నాయుడు, కొండేటి గోపాల్,చందు రాయల్, గోవర్ధన్,సజ్జా హరీష్, రవి, సిద్దు రాయల్, ప్రభాకర్ రెడ్డి, మున్నా, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ ప్రభుత్వానికి 11 ఏళ్లు... ప్రధాని మోడీ ట్వీట్




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** ప్రధాని నరేంద్ర మోడీ 3.0 ప్రభుత్వానికి సోమవారంతో ఏడాది పూర్తయ్యింది. గత ఏడాది జూన్ 9న మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారం చేశారు. ఎన్డీఏ సర్కార్ కి 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా 'వికసిత్ భారత్‌కా అమృత్ కాల్' అనే కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. 11 ఏళ్ల పాలనపై ఎక్స్ లో కొన్ని ఆసక్తికర విషయాలను మోడీ పంచుకున్నారు. సుపరిపాలన, అభివృద్ధిపై NDA సర్కార్ దృష్టిపెట్టిందని తెలిపారు. 11 ఏళ్లలో విభిన్న రంగాల్లో అనేక మార్పులు వచ్చాయన్నారు. సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్.. మా ఎన్డీఏ సూత్రం.. అదే లక్ష్యంతో ముందుకు వెళ్తామని ప్రధాని మోడీ తెలిపారు. ఆర్థిక వృద్ధి నుంచి సామాజిక అభ్యున్నతి వరకు ప్రజల సమగ్ర పురోగతిపై దృష్టి పెట్టాం. సమష్టి విజయంపై గర్విస్తున్నా.. వికసిత్ భారత్ నిర్మాణానికి ముందుకెళ్తున్నామని మోడీ తెలిపారు. 11YearsOfSeva హ్యాష్ ట్యాగ్ తో ట్వీట్ చేశారు. గత 11యేళ్ళల్లో తమ ప్రభుత్వం తెచ్చిన ప్రతి పథకం పేదల సంక్షేమానికి ఉపయోగపడిందని మోడీ తెలిపారు. ఉజ్వల, ప్రధానమంత్రి ఆవాస్, ఆయుష్మాన్ భారత్, భారతీయ జనౌషధి, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి లాంటి పథకాలు దేశప్రజల ఆశలను నెరవేర్చాయన్నారు. ఈ సమయంలో, పూర్తి అంకితభావం, సేవా స్ఫూర్తితో ప్రజల జీవితాలను బాగు చేయడానికి తాము అన్ని ప్రయత్నించామని మోడీ తెలిపారు. గత 11యేళ్ళుగా అనేక సానుకూల మార్పులు వచ్చాయని.. ఇవి 'జీవన సౌలభ్యాన్ని' పెంచాయని మోడీ వివరించారు. నమో యాప్ ఇంటరాక్టివ్ గేమ్‌లు, క్విజ్‌లు, సర్వేలు, సమాచారం, స్ఫూర్తినిచ్చే ఇతర ఫార్మాట్‌ల ద్వారా వినూత్న పద్ధతిలో తీసుకెళుతుందని వివరించారు. 140 కోట్ల మంది భారతీయుల ఆశీర్వాదాలు.. సమిష్టి భాగస్వామ్యంతో, భారతదేశం విభిన్న రంగాల్లో మార్పులను చూసిందని మోడీ పేర్కొన్నారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, కిసాన్ ఫసల్ బీమా వంటి కీలక కార్యక్రమాలను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు.. "రైతు సంక్షేమం కోసం మా ప్రయత్నాలు రాబోయే కాలంలో మరింత శక్తితో కొనసాగుతాయి" అని మోడీ ఎక్స్ లో తెలిపారు.

# చాయ్ అమృత్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ పై పోలీసులకు ఫిర్యాదు

- చాయ్ అమృత్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో చికెన్ నూడుల్స్ తిని ఆస్పత్రి పాలైన యువతి
- బాధితురాలు భర్త ఆనంద్ పోలీసులకు కు ఫిర్యాదు
- చాయ్ అమృత్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్








**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని కే ఎల్ ఆర్ వెంచర్ లో ఉన్న చాయ్ అమృత్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ పై చర్యలు తీసుకోవాలి అంటూ రమణ అనే ఆర్టీసీ ఉద్యోగి మేడ్చల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈనెల 5 న చాయ్ అమృత్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో నుండి చికెన్ నూడుల్స్ కొనుగోలు చేసి ఇంటికి తీసుకెళ్లినట్టు పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. చికెన్ నూడుల్స్ తిన్న తన భార్య జయంతికి గంటలోపే ఒంటిపై దద్దులు, స్టమక్ పెయిన్, రావడంతో వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించగా అక్కడ ప్రాథమిక వైద్య పరీక్షలు చేసిన అనంతరం లీల అనే పెద్ద ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నామని తెలిపారు. గత నాలుగు రోజుల నుండి ఆసుపత్రిలో ఉండి తన భార్య చికిత్స పొందుతుందని, ఇంకా కోలుకోలేదని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే చాయ్ అమృత్ వంటి ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

### మున్సిపల్ సిబ్బందికి పొంతన లేని సమాధానాలు

మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది చాయ్ అమృత్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వాకులు మున్సిపల్ సిబ్బందికి పొంతన లేని సమాధానం ఇచ్చినట్లు తెలుస్తోంది. మా ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లో చికెన్ నూడుల్స్ తిన్న ఎవరికి ఏమీ కాలేదని జయంతి అనే యువతికి ఒకరికి ఫుడ్ పాయిజన్ ఎలా అయింది అంటూ ఎదురు ప్రశ్నించినట్లు తెలుస్తోంది.

### ఫాస్ట్ ఫుడ్ సెంటర్లపై నిఘా పెట్టండి : స్థానికుల డిమాండ్

మేడ్చల్ మున్సిపల్ పరిధిలో గల్లీకి ఒక ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ఉందని, వాటిపై ప్రత్యేక నిఘా పెట్టాలని స్థానికులు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు. రుచికోసం టెస్టింగ్ సాల్ట్ ను వాడుతున్నారని, ఆకర్షణ కోసం రసాయనిక రంగులను వినియోగిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాత్రి మిగిలిపోయిన పదార్థాలు మరుసటి రోజు అమ్ముతున్నారని స్థానికులు ఆరోపించారు. కొన్ని ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో కనీస నిబంధనలు.. నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని విమర్శలు ఉన్నాయి. రాబోయేది వర్షాకాలం అని శుభ్రత లేని పదార్థాలు తినడం వల్ల రోగాలు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని, ఈ విషయంలో మున్సిపల్ అధికారులు ఎప్పటికప్పుడు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో తనిఖీలు నిర్వహించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

# రోడ్డుని తవ్వారు వదిలేశారు

- నెలలు గడుస్తున్న పట్టించుకోని ఇంజనీరింగ్ అధికారులు
- సమస్యలపై కన్నెత్తి కూడా చూడని కార్పొరేటర్
- అధికారుల, కార్పొరేటర్ నిర్లక్ష్యంతో ఎక్కడ సమస్యలు అక్కడే







**సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్)** బేగంపేట సర్కిల్ పరిధిలో ప్రజల సమస్యలు తీర్చే ప్రజా ప్రతినిధులు లేక అవస్థలు పడుతున్నారు. ప్రజా ప్రతినిధులకు అధికారులకు ఎక్కడ ప్రజల సమస్యలు పట్టడం లేదు చిన్న చిన్న పనులకు కూడా సంవత్సరాలుగా చేయడంతో ప్రజలు ఏం చేయాలో తోచని పరిస్థితిలో కాలం వెల్లదీస్తున్నారు. బేగంపేట సర్కిల్ పరిధిలోని మోండా డివిజన్ 150 వ డివిజన్ పరిధిలో మనోహర్ థియేటర్ వద్ద నాలా మరమ్మత్తులు పేరుతో నెలలకొద్ది కాలక్షేపం చేస్తున్నారని స్థానికులు ఆవగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి ఇక్కడ నాలను కబ్జా చేసి ఆస్పత్రులు, లాడ్జీలు నిర్మించారు అయితే ఒక భవనం మరమ్మత్తులు చేస్తున్న సమయంలో నాలా పూర్చుకుపోవడంతో అక్కడ డ్రైనేజీ పూర్తిగా జామ్ అయి తీవ్ర సమస్యగా ఏర్పడింది అది గమనించిన అధికారులు టెంపరరీగా మరమ్మత్తులు చేసి డ్రైనేజీ నీరు వెళ్లే విధంగా చేశారు కానీ నాలాపై నిర్మించిన భవనాలను తొలగించకపోవడంతో ఇలా చేస్తున్నారని వాటిని వెంటనే తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ నాలా కబ్జాను బేగంపేట సర్కిల్ ఇంజనీరింగ్ అధికారులు హైడ్రాధికారులకు తెలిపితే పూర్తిగా తొలగిస్తారని దానితో అక్కడ వర్షపు నీరు డ్రైనేజీ నీరు నిలిచిపోయే సమస్య తీరిపోతుందని స్థానికులు సూచిస్తున్నారు. ఇంజినీరింగ్ అధికారులు, కార్పొరేటర్ కొంతం దీపిక స్పందించకపోవడంతో పనులు నెలలకొద్దీ అలాగే ఉన్నాయని దానితో వాహనాదారులకు పాదాచారులకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు. నాలుగైదు నెలలు గడుస్తున్న రోడ్డును తవ్వేసి అలా వదిలి వేయడంతో వాహనాలు ఎలా వెళతాయని ఈ సమస్య అధికారులకు తెలవదా అంటూ నిలదీస్తున్నారు. డివిజన్ సమస్యలపై కార్పొరేటర్ కు చిత్తశుద్ధి లేదని ఏమైనా అంటే నిధులు అధికారులు అంటూ కాలక్షేపం చేయడం తప్ప సమస్యను తీర్చాలని కార్పొరేటర్ కోరుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. చిన్న చిన్న సమస్యలు తీర్చడానికి కూడా నెలల కొద్ది కాలక్షేపం చేస్తే సమస్యలు ఎలా తీరుతాయని అసలే రహదారి దానిపై నెలల కొద్ది నిర్లక్ష్యపు పనులు చేయడం ఇంజనీరింగ్ అధికారులకు అలవాటుగా మారిందని ఇంజనీరింగ్ అధికారులు ఎక్కడైనా మరమ్మత్తులు కానీ అభివృద్ధి పనులు కానీ మొదలుపెడితే కాల పరిమితిలో పే చేయకుండా తమకు నచ్చినప్పుడు చేయడం నెలల కొద్ది పొడిగించడం చేస్తున్నారని దీనిని కట్టడి చేయవలసిన కార్పొరేటర్లు కూడా మాకెందుకులే అన్నట్లు వ్యవహరించడంతో ప్రజల వాహనదారుల పాదాచారుల ఇక్కట్లు అన్ని ఇన్ని కావు బేగంపేట సర్కిల్ పరిధిలో కార్పొరేటర్ల నిర్లక్ష్యంతో ప్రతి డివిజన్లో సమస్యలు కోకోలుగా మారాయి. ఇప్పటికైన అధికారులు, కార్పొరేటర్లు ప్రజల సమస్యలను గుర్తించి త్వరితగతిన పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588